నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 04, మార్చి 2026 | 16 పేజీలు





## రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం

**99 రోజుల కార్యాచరణపై ఉన్నత స్థాయి సమీక్ష**

**జిల్లా ప్రగతిని వివరించిన కలెక్టర్ అనురాగ్ జయంతి**

2వ పేజీలో..

# పైసలంటే.. నాకు ప్రాణం

## అసలు కొలువు వదిలి, మరో కొలువుపై మోజు..

**సూర్యాపేట బ్యూరో మార్చి 3 (ప్రభాతవార్త):** సూర్యాపేట జిల్లాలోని ఒక మండలంలో పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఓ అధికారికి, అదే మండలంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పదవి పై మోజు పడింది. సాధారణ బదిలీలలో భాగంగా సుదూర మండలం నుండి కోదాడ నియోజకవర్గంలోని సూర్యాపేట ఖమ్మం జాతీయ రహదారిపై గల ఓ మండలానికి బదిలీపై వచ్చాడు. అదే సమయంలో ఆ మండలంలో పూర్తిస్థాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పోస్టు ఖాళీగా ఉండడం ఆ అధికారికి కలిసొచ్చింది. తనకున్న పరిచయాలు, పలుకుబడి, పెట్టుబడులు ఉపయోగించి, మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రీడిప్లాయిడ్ పద్ధతిలో దస్త్రీ వేసి కూర్చున్నాడు. ఆ పోస్టు దక్కించుకునేందుకు అప్పట్లో ఉన్న జిల్లా స్థాయి అధికారికి పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. పై అధికారికి ఇచ్చిన ముడుపులను భర్తీ చేసుకునేందుకు కంకణం కట్టుకున్నట్లు తెలుస్తోంది.

**ఒకే దెబ్బకు రెండు పిట్టలు**

అసలు ఉద్యోగానికి బదులుగా పై స్థాయి హోదాను ఏరి కోరి తెచ్చుకోవడం, అసలు హోదాను కూడా నిర్వర్తిస్తూ ఒక దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా ఒక పోస్టుకు రెండు రకాల ఆదాయాలు సమకూర్చుకుంటూన్నారు. ఈ అధికారి




వార్తలో ప్రచురితమైన కథనం..






**ప్రత్యేక అధికారి పాత్రలో కాంట్రాక్టర్ అవతారం....**

**కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి నిధుల మళ్లింపు...**

**గ్రామపంచాయతీ బిల్లుల్లో అసాధారణ లావాదేవీలు.!!**

**కథనం 3!!**

2 లో..



2 లో..

# సారీ డాడీ.. పిల్లలతో కలిసి వెళ్తున్నా!

- అత్తింటి అగ్ని కుండలో ఆవిరైన మూడు ప్రాణాలు
- పసిబిడ్డల నిద్రేశాశ్వతమైంది..
- తల్లి ఆవేదన రక్త కన్నీళ్లు కార్చించి
- ఇద్దరు చిన్నారులను హతమార్చి తల్లి బలవన్మరణం
- భార్యాభర్తల కలహాలే కారణమా?
- సూసైడ్ లెటర్‌లో సంచలన ఆరోపణలు
- తనను, పిల్లలను ఒకే చోట రాగి చెట్టు కింద సమాధి చేయాలని లేఖలో తండ్రిని కోరిన కూతురు
- సంఘటన స్థలాన్ని సందర్శించిన డీసీపీ

## యాదాద్రి జిల్లాలో దారుణం

**బీబీనగర్, మార్చి 3 (ప్రభాతవార్త :**యాదాద్రి భువనగిరి జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కన్నబిడ్డలను కంటికి రెప్పలా కాపాడాల్సిన తల్లి.. వారినే పొట్టన పెట్టుకుని, అనంతరం తాను కూడా బలవన్మరణానికి పాల్పడిన ఘటన జిల్లా ప్రజలను షాక్‌కు గురిచేసింది. బీబీ నగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల ఐశ్వర్య (28) తన పది నెలల పసికందు కుమారుడు, రెండేళ్ల కుమార్తె ఝాన్సీలను దిండుతో నులిమి హతమార్చి, అనంతరం ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.ఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది.



2 లో..

- విషయం బయట చెప్పుకోలేక కుమిలిపోతున్న అభాగ్యులు
- కన్నీళ్లు మిగిల్చితున్న కన్నబంధం
- రోడ్డు పాలవుతున్న తల్లిదండ్రులు
- అటకెక్కుతున్న సిటిజన్స్ వెల్ఫేర్ యాక్ట్
- యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజావాణిలో పెరుగుతున్న ఫిర్యాదులు
- ప్రజావాణిలో కన్నీటి విన్నపాల వెల్లువ

# కన్నోళ్లకు.. కన్నీళ్లు

## స్థలాలు తీసుకొని తల్లిదండ్రులను గెంటేస్తున్న వారసులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** జిల్లాలో వృద్ధ తల్లిదండ్రులపై నిరక్ష్యం, వేధింపులు, ఇంటి నుంచి గెంటివేత ఘటనలు రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఆస్తులను పిల్లల పేరిట రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత తల్లిదండ్రులను పట్టించుకోక పోవడం, ఇంటి నుంచి

2 లో..



# హోలీ... రంగుల కేళీ

- ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలు
- రంగులు చల్లుకున్న పిల్లలు, పెద్దలు
- రంగులతో నిండిన వీధులు
- ప్రేమ, ఆత్మీయతకు చిహ్నం హోలీ

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. పిల్లలు, పెద్దలు ఆనందోత్సాహాలతో

# పైసలంటేనే.. "నాకు ప్రాణం" ..!..

### మొదటి పేజీ తరువాయి..

ఒకానొక సమయంలో "నాకు ఎలాంటి మొహమాటం లేదు, పైసలు అంటే నాకు ప్రాణం, వేరే విషయాలు నాకు తెలియదు" అంటూ తన కింద పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది వద్ద నిర్మొహమాటంగా ప్రస్తావిస్తూ,ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

**కాంట్రాక్టర్ అవతారం :**

ఇవన్నీ చాలక సదరు అధికారి అదే మండలంలో కాంట్రాక్టర్ అవతారం ఎత్తినట్లు తెలుస్తోంది. మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీలకు కావలసిన సామాగ్రిని సమకూరుస్తూన్న అనే సాకుతో, హోదాను ఉపయోగించుకుని తక్కువ పెట్టుబడితో భారీ బిల్లులు సృష్టించి కుటుంబ సభ్యుల అకౌంట్లలోకి నిధులు జమ చేసుకుంటున్నారనే చర్చ జరుగుతోంది. ఆయా గ్రామపంచాయతీల అకౌంట్లను పరిశీలించినట్లయితే అసాధారణ లావాదేవీలు బయటపడతాయని కొందరు ఉద్యోగులు చెబుతున్నారు. అధికార హోదాతో పాటు కాంట్రాక్టర్ పాత్ర పోషించడం నిబంధనలకు విరుద్ధమా కాదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**కుటుంబ సభ్యుల అకౌంట్లోకి నిధుల మళ్లింపు..?**

మండల పరిధిలోని దాదాపు అన్ని గ్రామపంచాయతీల నుంచి తన కుటుంబ సభ్యుల అకౌంట్లలోకి అక్రమంగా ఇష్టానుసారంగా అధిక మొత్తంలో నిధులు మళ్లించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయంపై ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు ఒకానొక సందర్భంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించుకున్నట్లు తెలుస్తోంది. అయితే వారిలో ఒకరు పూర్తి సమాచారం అందించడంతో మిగతా కార్యదర్శులు వెనకడుగు వేసినట్లు ప్రచారం ఉంది. ఈ వ్యవహారంలో బహిరంగంగా ఎవరూ ముందుకు రాకపోయినా, అంతర్గతంగా తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు తెలుస్తోంది.

**జిల్లా ఉత్తమ అవార్డు.. ప్రశ్నార్థకం..?**

సదరు అధికారికి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు గ్రహీతగా గుర్తింపు జిల్లా అధికారులు అవార్డు ఇవ్వడంపై జిల్లాలోని పలువురు అధికారులు ముక్కున వేలేసుకుంటున్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారికి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు ఎలా లభించిందన్న ప్రశ్నలు మండల ప్రజలు లేవనెత్తుతున్నారు. ఈ విషయం పై జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని, పూర్తిస్థాయి విచారణ జరపాలని,మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# సారీ డాడీ.. పిల్లలతో కలిసి వెళ్తున్నా!

### మొదటి పేజీ తరువాయి..

**సూసైడ్ లెటర్‌లో సంచలనం..**

తన మరణానికి భర్త మేకల మహేష్, అత్తమామలు మేకల నరసింహ్మా, సత్యమ్మ, ఆడపడుచులు మర్రి కవిత (ఉమా), కావటి అనిత (లావణ్య) కారణమని ఐశ్వర్య సూసైడ్ లెటర్‌లో పేర్కొంది.నా చావుకు కారకులైన వారు జైలులో ఉంటేనే నా ఆత్మకు శాంతిఅంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.తన పిల్లలకు కనీసం బట్టలు, ఖర్చులు కూడా భర్త ఇవ్వలేదని, పెళ్లి సమయంలో ఇచ్చిన ఐదు లక్షల రూపాయల నగదు, బంగారు నగల విషయమై కూడా వివాదాలు ఉన్నాయని లేఖలో ప్రస్తావించింది.

**సారీ డాడీ.." అంటూ తండ్రికి చివరి లేఖ..**

డాడీ.. నన్ను క్షమించు. నా పిల్లలు లేక నేను ఉండలేను. వాళ్లు నాతోనే వచ్చారు.. నాతోనే తీసుకెళ్తా. మళ్లీ జన్మంటే నీ కొడుకుగా పుట్టి రుణం తీర్చుకుంటా..అంటూ తండ్రిని ఉద్దేశించి రాసిన మాటలు చదివిన వారిని కన్నీరు పెట్టిస్తున్నాయి.తనను పిల్లలను ఒకే చోట రాగిచెట్టు కింద సమాధి చేయాలని కూడా తన చివరి కోరికగా పేర్కొంది.

**దాంపత్య జీవితం కలహాలే కారణమా?..**

2020లో వలిగొండ మండలం వేములకొండ గ్రామానికి చెందిన ఐశ్వర్య, గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల మహేష్‌తో వివాహం జరిగింది. మహేష్ రైల్వే ఉద్యోగి. వివాహం తరువాత కొంతకాలం ప్రశాంతంగా సాగిన దాంపత్య జీవితం, గత కొంతకాలంగా కలహాలతో నిండిపోయిందని స్థానికులు తెలిపారు.సుమారు సంవత్సరం నరంగా ఐశ్వర్య తన తల్లిదండ్రుల ఇంట్లోనే ఉంటోందని సమాచారం. నాలుగు రోజుల క్రితం అత్తవారింటికి వదిలి వెళ్లగా.. ఈ విషాదం చోటుచేసుకుంది.

**సంఘటన స్థలాన్ని సందర్శించిన డీఎస్పీ రవీందర్**

సంఘటన సమాచారం అందుకున్న వెంటనే డీఎస్పీ రవీందర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. సూసైడ్ లెటర్‌ను స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**గ్రామంలో ఉద్రిక్తత..**

ఘటనతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు అక్కడికి చేరుకోవడంతో పోలీసులు అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

# కన్నోళ్ళకు.. కన్నీళ్లు

### మొదటి పేజీ తరువాయి..

పంపివేయడం వంటి సంఘటనలు అధికారుల దృష్టికి వరుసగా వస్తున్నాయి. ప్రజావాణి కార్యక్రమంలో ప్రతి వారం 5 నుంచి 10 వరకు ఇలాంటి ఫిర్యాదులు నమోదు అవుతున్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని జిల్లాలో ఇటీవల ఓ వృద్ధ దంపతులుపిల్లలు ఆలనాపాలనా చూడటం లేదని సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి వేదికలో తమ కన్నీటి గోడును లిఖితపూర్వకంగా వెళ్లబోసుకున్నారు. కన్నకుమారులను ప్రయోజకులుగా చేసినావృద్ధాప్యంలో తమను పట్టించుకోవడం లేదనిజిల్లా పాలన అధికారికి తన ఆవేదనను విన్నపించుకొని బోరున విలపించారు. గత ఆరు మాసాలుగా వృద్ధాప్య దశకు చేరుకున్న తమ ఆలన పాలన చూడకుండా అనేక చిత్కారాలకు గురి చేస్తున్నారని ఎదురైన వారందరికీ విన్నపించుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజావాణి మందిరంలో కన్నీళ్ళ పర్యాంతమయ్యారు . గుండాల మండలంలోని ఓ గ్రామంలో తకుమారుడు,కోడలు ఆస్తిలాగేసుకొని తమను పట్టించుకోవటంలేదని గత సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

**ఆస్తి వాటాల పంపకం కోసం..**

తల్లి శవం ఇంట్లో.. కూతుళ్లు ఆస్తిపంచాయితీలో..! తండ్రి మృతదేహం పక్కన..కొడుకుల వాటాల వాగ్వాదం! వినడానికే ఒళ్లుజలదరించే ఈ ఘటనలు, ఇప్పుడు మనతెలుగు నేలపైనే జరుగుతున్నాయి. కన్నవారికికడసారి వీడ్కోలు పలకాల్సిన చేతులే, వారిఆస్తుల కోసం శవాల వద్ద బేరసారాలాడటం,మానవ సంబంధాలు ఎంతగాదిగజారిపోయాయో కళ్లకు కడుతోంది. యాదాద్రి జిల్లాల్లో ఇటీవవెలుగుచూసిన ఈ ఘటనల సన్యమాజాన్ని సిగ్గుతో తలదించుకునేలాచేస్తున్నాయి. ఇవి మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే.

**ఆస్తి రిజిస్ట్రేషన్ తర్వాతే అసలు స్వరూపం...**

జిల్లాలోని భువనగిరి, ఆలేరు, మోత్కూరు, యాదగిరిగుట్ట, చౌటుప్పల్, రాజపేట, గుండాల ,వలిగొండ ,తుర్కపల్లి మండలాల్లో ఇటీవల ఇటువంటి ఘటనలు అధికంగా వెలుగుచూస్తున్నాయి. తల్లిదండ్రులు ప్రేమతో ఇళ్లు, స్థలాలు పిల్లల పేరిట రాసిచ్చిన తర్వాత, వారిని కుటుంబంలో భారంగా చూస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. కొంతమంది వారసులు తల్లిదండ్రులకు ఆహారం, వైద్యం వంటి కనీస అవసరాలు కూడా కల్పించకపోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

**మానసిక, శారీరక వేధింపుల ఆరోపణలు..**

కొన్ని కేసుల్లో తల్లిదండ్రులను ఇంట్లో ఒక గదిలో నిర్బంధించడం, మాట్లాడకుండా అవమానించడం, బయటకు వెళ్లమని ఒత్తిడి చేయడం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు వృద్ధులు భయంతో ఎవరికి చెప్పుకోలేక మౌనంగా బాధపడుతుండగా, చివరకు ప్రజావాణిని ఆశ్రయిస్తున్నారు.వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవడం పిల్లల చట్టబద్ధ బాధ్యతగా ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. తల్లిదండ్రులను నిరక్ష ్యం చేసిన వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే ఆస్తి బదిలీలను రద్దు చేసే అధికారం కూడా అధికారులకు ఉంది. అయినప్పటికీ చాలా మంది వృద్ధులు కుటుంబ పరువు కోసం ఫిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారు.

**వృద్ధాశ్రమాలే చివరి ఆశ్రయం..**

కుటుంబ సభ్యుల చేత నిరక్ష ్యం ఎదుర్కొంటున్న కొంతమంది వృద్ధులు జిల్లాలోని వృద్ధాశ్రమాలను ఆశ్రయిస్తున్నారు. మరికొందరు బంధువుల ఇళ్లలో తలదాచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. జీవితాంతం పిల్లల కోసం కష్టపడిన తల్లిదండ్రులు, చివరికి అనాథలుగా మారడం సమాజాన్ని కలిచివేస్తోంది.ఇలాంటి ఘటనలపై అధికారులు సీరియస్‌గా స్పందిస్తున్నారు. తల్లిదండ్రులను నిరక్ష ్యం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వృద్ధులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని జిల్లా అధికారులు స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, బాధితులకు రక్షణ కల్పించే చర్యలు తీసుకుంటున్నారు.తల్లిదండ్రులను చూసుకోవడం కేవలం బాధ్యత మాత్రమే కాకుండా నైతిక కర్తవ్యమని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఆస్తి కోసం కన్నబంధాన్ని మరచిపోవడం సమాజానికి ప్రమాదకర సంకేతమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# హోలీ... రంగుల కేళీ

### మొదటి పేజీ తరువాయి..

హోలీ సంబరాలను జరుపుకున్నారు. హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతి యువకులు, విద్యార్థులు హోలీ వేడుకల్లో పాల్గొని ఆనంద ఉత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. గ్రామాలు, పట్టణాలలో వీధుల్లో రంగులు చల్లుకుంటూ కేరింతలు వేస్తూ హోలీ వేడుకలను చేసుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా చేసుకున్న సంబరాలు అంబరాన్ని అంటాయి. హోలీని రంగుల పండుగ అని అంటారు. భారతదేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్, ప్రవాస భారతీయులు కూడా జరుపుకుంటారు. పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ లో హోలీ పండుగను వసంతోత్సవ పండుగ అంటారు. హిరణ్య కశ్యపుని చెల్లెలైన హోలీక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తారు. దీనిని హోళిక దహనం అంటారు. హోలీ సందర్భంగా ప్రజలు పండుగ ప్రాధాన్యతను తెలుసుకున్నారు. కోదాడ, హుజూర్నగర్, మిర్యాలగూడ, నల్గొండ, సూర్యాపేట, తుంగతుర్తి, నకిరేకల్, దేవరకొండ, మునుగోడు, నాగార్జునసాగర్, చిట్యాల, చౌటుప్పల్, భువనగిరి, ఆలేరు, బీబీనగర్ తదితర పట్టణాలలో హోలీ సంబరాలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్స్, వివిధ పార్టీల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇది ఇలా ఉండగా సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకున్న పండుగ హోలీ. స్నేహం, ఆత్మీయతకు చిహ్నం హోలీ పండుగ. ఈ వేడుక బృందావనం, అయోధ్య, కాశి తదితర పుణ్యక్షేత్రాలు వైభవంగా చేసుకుంటారు. వారణాసిలో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. పూర్ణచంద్రుడు పాల కడలి నుంచి ఉదయించాక శ్రీ మహాలక్ష్మి ్మ ఆవిర్భవించిందని అంటుంటారు. దేవతలను ఊయలలో ఉంచి కొలిచే పండుగగా కూడా పేర్కొంటారు. బెంగాల్, ఒడిస్సా రాష్ట్రాలలో బాలకృష్ణుడిని ఊయలలో ఉంచి ఆరాధిస్తారు. లక్ష్మీ ్మనారాయణ పూజకు, శివారాధనకు, దేవి అర్చనకు కూడా పాల్గొన్న పూర్ణిమ ముఖ్యమైందని శాస్త్రం చెప్తుంది. పుణ్య నది స్థానం, దానాలు చేయటం మంచిది అంటారు. ప్రభుత్వము సెలవు దినంగా ప్రకటించటంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా హోలీ సంబరాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారు. పోలీస్ శాఖ అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో, పట్టణాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షి ంచారు.

# రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త



రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్లించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని ప్రకటించింది. మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న ఈ కార్యాచరణపై హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దిశానిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి మాట్లాడుతూ,ప్రజలకు ప్రభుత్వ సేవలు సమయపాలనతో అందేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్‌లో ఉన్న సమస్యలను 99 రోజులలో సంపూర్ణ పరిష్కారం చేయాలని,సంక్షేమ పథకాలు అర్హులకు పారదర్శకంగా చేరేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలని ఆదేశించారు .ప్రతి శాఖ పనితీరును వారానికోసారి సమీక్షిస్తూ, జిల్లా ల వారీగా ప్రగతి నివేదికలు సమర్పించాలని సూచించారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రత్యేక దృష్టి..జిల్లాలోతాగునీటి సరఫరా,రహదారి మరమ్మతులు, పాఠశాలలు, ఆసుపత్రుల మౌలిక వసతుల అభివృద్ధి,వ్యవసాయ, సాగు నీటి సమస్యల పరిష్కారం,గ్రామ, పట్టణ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార శిబిరాలువంటి అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతికి సూచనలు అందాయి. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక అధికారు లను నియమించి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు, గ్రామ సభలు నిర్వహిస్తామని వెల్లడించారు.'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' ద్వారా ప్రభుత్వం ప్రజలకు చేరువ కావడమే లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో కార్యాచరణకు స్పష్టమైన టైమ్‌లైన్‌తో ముందుకు సాగాలని, పనితీరులో ఎలాంటి నిరక్ష్యం సహించబోదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల ఈ ప్రత్యేక కార్యాచరణ విజయవంతమైతే, పరిపాలనలోపారదర్శకత,వేగంపెరిగేఅవకాశముందనిఅధికారులు భావిస్తున్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, జరిమానా

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ, మార్చి 3, ప్రభాతవార్త :** నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 12 డిసెంబర్ 2018న జరిగిన హత్య కేసులో నిందితుడు రామాపురం మల్లేశ్వర్ రావుకు ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు, రెండవ అదనపు జిల్లా జడ్జి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణంలోని తులసి నగర్ ప్రాంతానికి చెందిన రామావత్ బాల (35) హత్య జరిగింది. మృతుని సోదరితో నిందితుడు అక్రమ సంబంధం ఉండగా మృతుడు అడ్డుగా వస్తున్నాడన్నాన్న నేపథ్యంలో పథకం ప్రకారం తేది 12 డిసెంబర్ 2018 ఉదయం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సమీపంలో హత్యచేయడం జరిగింది. ఈ ఘటనలో మృతుడి సోదరి నిందితుడు రామాపురం మల్లేశ్వర్ పై ఫిర్యాదు మేరకు నల్లగొండ టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు.సంఘటన స్థలంలో రక్తంతో తడిసిన బండరాయి, లుంగీ, ఇతర దుస్తులు మరియు రక్తపు నమూనాలను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ కి పంపించారు. ఎఫ్ఎస్ఎల్ నివేదికలో డీఎన్ఏ విశ్లేషణ ద్వారా సంఘటన స్థలం నుంచి స్వాధీనం చేసుకున్న వస్త్రాలపై మరియు నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న చొక్కాపై లభించిన రక్తపు మరకలు ఒకే జీవసంబంధ మూలానికి చెందినవని నిర్ధారణ అయిందని ఎస్పీ వివరించారు. అదేవిధంగా 164 సిఆర్పిసి ప్రకారం కీలక సాక్షుల వాంగ్మూలాలు మేజిస్ట్రేట్ సమక్షంలో నమోదు చేయబడినట్లు తెలిపారు. శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు మరియు వాంగ్మూలాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం కోర్టు నిందితుడిపై నేరాన్ని నిర్ధారించి, నిందితునికి ఐపిసి సెక్షన్ 302 కింద జీవిత ఖైదు మరియు రూ.10,000 జరిమానా, ఎస్సీ ఎస్టీ ( పి ఓ ఏ ) చట్టం సెక్షన్ 3(2)(వి ) కింద మరో జీవిత ఖైదు మరియురూ.10,000 జరిమానా, ఐపిసి సెక్షన్ 201 కింద 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించబడింది. మొత్తం రూ.30,000 జరిమానా విధించగా, అన్ని శిక్షలు సమాంత రంగా అమలులో ఉంటాయని కోర్టు స్పష్టం చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును శాస్త్రీయంగా, సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేసిన అప్పటి దర్యాప్తు అధికారులు,డిఎస్పీ వెంకటేశ్వర రెడ్డి, సీఐ మహబూబ్ బాషా,ఎస్.ఐ నరసింహులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ అఖిల, ప్రస్తుత అధికారులు డిఎస్పి శివరాం రెడ్డి, సిఐ రాఘవరావు,ఎస్ఐ సైదులు, సిడిఓ సుమన్,కోర్ట్ లైసెనింగ్ ఆఫీసర్స్ నరేందర్ మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# తెల్లవారు జామున దండు మల్కాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## అగివున్న కంటైనర్ ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు






**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ వైపు వస్తున్న నిడదవోలు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అదుపుతప్పి అతివేగంతో అదే వైపు వెళ్తూ రోడ్డు పక్కన ఆగి ఉన్న కంటైనరు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 10 మందికి తీవ్ర గాయాలు గురైయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 36 మంది ప్రయాణికులు ఉన్నట్లుగా సమాచారం. ఈ మేరకు సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తెల్లవారు జామున వెలుతురు సరిగ్గా లేకపోవడం లేదా డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. రోడ్డు ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది.

# కడుపు నొప్పి బరించలేక మహిళ ఉరివేసుకోని ఆత్మహత్యన



**మోటకొండూర్, మార్చ్ 03, ప్రభాతవార్త**

డుపు నొప్పి బరించలేక మహిళ ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలం లోని దిలావర్పూర్ గ్రామంలో చోటుచేసుకుంది వివరాల లోకి వెలితే మృతురాలు చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన వలసకూలీ ధూర్పాటి బాయి (38) తన భర్త,పెద్ద కొడుకు వారి గ్రామానికి చెందిన ఐదుగురు కుటుంబ సభ్యులతో గత మూడు సంవత్స రాల క్రితం కూలి పని కోసం వచ్చి దిలా వర్పూర్ గ్రామంలో ఉంటున్నారు, గత మూడు రోజుల నుంచి మృతురాలు కడుపు నొప్పి,ఒళ్ళు నొప్పు లతో బాధపడుతూ మంగళవారం భర్త, కొడుకు పనికి వెళ్ళగా ఎవరు లెని సమ యంలో రూములో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని చని పోయిందని కుటుంబ సభ్యలు చూసి వెంటనే గ్రామ సర్పంచ్ పెద్దమ నుషుల ద్వారా పోలీసులకు సమా చారం అందించగా మోటకొండూర్ ఎస్ ఐ అశోక్ తన సిబ్బంది తో వెళ్ళి పంచనామా నిర్వహించి,శవాన్ని పోష్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు మృతి పై ఎలాంటి అనుమా నాలు లేవని మృతు రాలు బందువు చెలిమి బాయి పిర్యాదులో తెలిపినట్లు ఎస్ ఐ అశోక్ తెలిపారు.

# మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

మండలంలో రంగుల పండగ హోలీ పండుగను మండల వ్యాప్తంగా ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి పిల్లలు మొదలుకొని పెద్దల వరకు వయస్సు , లింగ బేధం లేకుండా ఒకరినొకరు రంగులు పూసుకుంటూ ఆనందబరితంగా జరుపుకున్నారు. రాజకీయ నాయకులు యువజన సంఘాల సభ్యు లు మహిళా సంఘాలు పిల్లలు కేరింతర పడుతూ రంగులు పూసుకుంటూ అవురా అనిపించారు. గ్రహణం కారణంగా కొంతమంది రేపు హోలీ జరుపుకునే అవకాశాలు ఉన్నాయి.


## హెచ్చరిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ వేద రైస్ ఇండస్ట్రీస్ యల్ యల్ పి, అప్పన్నపేట గ్రామం గరిడేపల్లి మండలం సూర్యాపేట జిల్లా తరపున శ్రీ పొలిశెట్టి అంజయ్య గారు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని దాని యజమాని యడవల్లి రాంరెడ్డి తండ్రి చల్మారెడ్డి నివాసం అప్పన్నపేట గ్రామం గరిడేపల్లి మండలం సూర్యాపేట జిల్లా గారి నుండి ఖరీదు చెయుటకు నిర్ణయించుకొని వారికి పెద్ద మొత్తంలో డబ్బులు భయానాగా చెల్లించి వారి నుండి విక్రయ అగ్రిమెంట్ పొంది ఉన్నారు. అప్పన్నపేట రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 482 / ఇ లో 022 గుంటలు, 483 / ఆ2/1 లో 2.119, 485/55/15 2.019, 531/03 5.1142 మరియు 531/ఆ1లో య.012 గుంటలు మొత్తం య. 406 గుంటల వ్యవసాయ భూమి తనకు తన తండ్రి గారి నుండి కుటుంభ సభ్యుల మధ్య జరిగిన భాగ పంపిణి ద్వారా సంక్రమించిన దని, పై భూమి పై తాను స్వాధీన అనుభవంలో ఉండి తనకు సర్వ హక్కులు ఉన్నాయని తేలియ చేసినాడు తనకు గరిడేపల్లి తహాశీల్దార్ గారు పాస్ బుక్ నం. 129060040617, ఖాత నం. 888 జారీ చేసినారని తెలియ చేసినాడు.కావున ఇట్టి లావాదేవీపై ఎవరికైనా ఏదైనా అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలలో ఈ క్రింది అడ్రస్ దారుని మీ వద్ద నున్న డాక్యు మెంట్ల తో స్వయంగా సంప్రదించి అభ్యంతరము లను తెలియజేయవలెను గడువు లోపల ఎలాంటి అభ్యంతరలు రాని ఎడల నా క్లయింటు మిగతా క్రయధనము చెల్లించి వారి నుండి సరియగు దస్తావేజు పొందును గడువు తదుపరి వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.!! షెడ్యూల్: సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామ శివారులోని సర్వే నెంబర్ 483 /ఆ2/1 లో య.1.19గుంటలు, 485 / ఆ5 /1లో య.0.19గుంటలు మొత్తం 01-38 గుంటలు వ్యవసాయ భూమి ఈ దిగువ హద్దులలో కలది **తూర్పు:** వేద రైస్ ఇండస్ట్రీస్ వారు కొన్న భూమి **పడమర :** యడవెల్లి నర్సి రెడ్డి వగైరాల భూమి **ఉత్తరం :** వేద రైస్ ఇండస్ట్రీస్ వారు కొన్న భూమి **దక్షిణం :** వేద రైస్ ఇండస్ట్రీస్ వారు కొన్న భూమి మిర్యాలగూడ తేదీ : 03032026 గార్లపాటి పెంటా రెడ్డి న్యాయవాది మిర్యాలగూడ, 9866566516


# నేరాలు-దారుణాలు

# హోలీ పండుగ రోజు విషాదం...

## విద్యార్థి మృతి:



**దేవరకొండ, మార్చి 03, ప్రభాత వార్త:** హోలీ పండుగ రోజు విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన ఘటన మంగళవారం దేవరకొండ సమీపంలో జరిగింది.దేవరకొండ పట్టణానికి చెందిన కార్తికేయన్(16), పట్టణంలో వేడుకల అనంతరం స్నేహితులతో కలిసి హోలీ ఆడేందుకు బైకుపై దేవరకొండ నుండి కొండమల్లేపల్లి వైపు వెళ్తుండగా ఉప్పువాగు వద్ద ప్రమాదవ శాత్తు డివైడర్ ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో విద్యార్థి తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించగా అక్కడ మృతి చెందాడు. బైక్ పై ఉన్న మరో విద్యార్థి శ్రీనివాసచారి పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందిన విద్యార్థి దేవరకొండ పట్టణంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నట్లు సమాచారం.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

**మోతె, మార్చి 3 ప్రభాత వార్త...**



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధమైన ఘటన మండలం లోని ఉర్లుగొండ గ్రామంలో మంగళ వారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దారంగుల వెంకన్న ఇంట్లో ఎవరూ లేని సమయం లో అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి గుడిసెలో మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించి గుడిసె పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్, సుమారు 25 కేజీల బియ్యం, గృహోపకరణాలు, రూ.25 వేల నగదు మంటల్లో దగ్ధమైనట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. సమాచారం అందుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు.నష్టపోయిన తన కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని బాధితుడు కోరుతున్నాడు.


## హెచ్చరిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ వేద రైస్ ఇండస్ట్రీస్ యల్ యల్ పి, అప్పన్నపేట గ్రామం గరిడేపల్లి మండలం సూర్యాపేట జిల్లా తర పున శ్రీ పొలశెట్టి అంజయ్య గారు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని దాని యజమాని యడవల్లి నర్సిరెడ్డి తండ్రి చల్మారెడ్డి నివాసం అప్పన్నపేట గ్రామం గరిడేపల్లి మండలం సూర్యాపేట జిల్లా గారి నుండి ఖరీదు చేయుటకు నిర్ణయించుకొని వారికి పెద్ద మొత్తంలో డబ్బులు భయా నాగా చెల్లించి వారి నుండి విక్రయ అగ్రిమెంట్ పొంది ఉన్నారు.అప్పన్నపేట రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 482/ ఆ లో య. 0-23 గుంటలు, 483/ఆ ,2/2 5020, 483/31 5 2.139 2, 485/52.030 485/94 లో య.0-29 గుంటలు 485 /ఆ5/2 లో య.1 -00 గుంటలు మరియు 531 / 2 లో 01-26 గుంటలు మొత్తం య. 07-07 గుంటల వ్యవసాయ భూమి తనకు తన తండ్రి గారి నుండి కుటుంబ సభ్యుల మధ్య జరిగిన భాగ పంపిణీ ద్వారా సంక్రమించిన దని, పై భూమి పై తాను స్వాధీన అనుభవంలో ఉండి తనకు సర్వ హక్కులు ఉన్నాయని తనకు గరిడేపల్లి తహశీల్దార్ గారు పాస్ బుక్ నం. 129060040301, ఖాతా నం. 406 జారీ చేసినారని తెలియ చేసినాడు.కావున ఇట్టి లావా దేవీపై ఎవరికైనా ఏదైనా అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలలో ఈ క్రింది అడ్రస్ దారుని మీ వద్ద నున్న డాక్యు మెంట్లతో స్వయంగా సంప్రదించి అభ్యం తరములను తెలియజేయవలెను గడువు లోపల ఎలాంటి అభ్యంతరలు రాని ఎడల నా క్లయిం టు మిగతా క్రయధనము చెల్లించి వారి నుండి సరియగు దస్తావేజు పొందును గడువు తదుపరి వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.షెడ్యూల్: సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మం అప్పన్నపేట గ్రామ శివారులోని సర్వే నెంబర్ 483 / ఆ 2/2 5020 !!!, 483/31 5 2.030, 485/ 52.030 , 485/4 లో య.0-29 గుంటలు 485 / ఆ5/2 లో య.1-00 గుంటలు మొత్తం య. 3-29 గుంటలు ఈ దిగువ హద్దులలో కలది **తూర్పు :** వేద రైస్ ఇండస్ట్రీస్ వారు కొన్న భూమి **పడమర :** యడవెల్లి నర్సి రెడ్డి వగైరాల భూమి **ఉత్తరం :** వేద రైస్ ఇండస్ట్రీస్ వారు కొన్న భూమి **దక్షిణం :** వేద రైస్ ఇండస్ట్రీస్ వారు కొన్న భూమి మిర్యాలగూడ తేదీ : 03-03-2026 గార్లపాటి పెంటారెడ్డి న్యాయవాది మిర్యాలగూడ, 9866566516

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష...

**కోదాడ, మార్చి 3, ప్రభాతవార్త:**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ముగ్గురు పట్టుబడినట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన వారిని మంగళవారం కోర్టులో హాజరు పరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన మరో ఇద్దరికీ రూ.4000/ జరిమానా విధిస్తూ సెకండ్ క్లాస్ సత్యనారాయణ తీర్పు ఇచ్చినట్లుతెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కాల్వపల్లి బ్రిడ్జి నిర్మాణాలను పరిశీలించిన ప్రభుత్వ విప్



**రాజాపేట, మార్చి 3 ప్రభాతవా**

రాజాపేట మండలం కాల్వపల్లి పొట్టిమర్రి మధ్యన నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అధికారులకు కాంట్రాక్టర్లకు తగు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ విప్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, చల్లూరు ఉపసర్పంచి బొంత సుధాకర్ కాల్వపల్లి ఉపసర్పంచి కళ్లెం పాండు, రాజాపేట ఉపసర్పంచి నమిల కేదారి గౌడ్, డాక్టర్ చింతల రవికుమార్, రఘునాథపురం మాజీ సర్పంచి గాడిపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా బిఆర్ఎస్ నాయకులు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 3 ప్రభాతవార్త:**

ఇళ్ళు కాలి పోయి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి మండల బిఆరఎస్ నాయకులు అండగా నలిచారు. మండలంలోని కోయి రంగాపురంకు చెందిన కారం మల్లయ్య ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదానికి గురై ఇల్లు కాలిపోయి నిరాశ్రయులు కాగా బాధితుల నివాసానికి మంగళవారం బిఆరఎస్ నాయకులు వెళ్ళి సుమారు రూ.30వేల విలువ చేసే నిత్యవసర సరుకులు, బట్టలు, వంట పాత్రలు అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణకి మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఫోన్‌చేసి తక్షణమే బాధి తులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసి, తక్షణ సహాయం చేయాలని కోరారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేటట్టుగా ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ మండల నాయకులు సంక ప్రసాద్, కాసాని చంద్రమోహన్, జూపల్లి రమణారావు, భూక్యా. ప్రసాద్, జజ్జూరి శ్రీరామమూర్తి, జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణుల సంరక్షన దినోత్సవ ర్యాలీ

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 3 ప్రభాతవార్త:**

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళవారం అశ్వారావుపేటలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫఆరఓ మురళి హాజరు కాగా పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వన్యప్రాణుల సంరక్షణ, అడవుల పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత ప్రాముఖ్యత అందరి బాధ్యత అని, ప్రకృతిని ప్రేమించండి వన్యప్రాణులను రక్షించండి" అనే నినాదాలతో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ సంపత్, ఎఫఎసఓలు సంపత్, రామ కృష్ణమూర్తి, బీట్ ఆఫీసర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 లో ఉద్యోగం సాధించిన మండల వాసి



**నడిగూడెం, మార్చి 3, ప్రభాతవార్త :**

మండలంలోని ఈకే పేట తండా పంచాయతీకి చెందిన బానోత్ ఉపేందర్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 3 పరీక్షల్లో ప్రతిభను చాటి ఉద్యోగాన్ని సాధించారు. ఆడిటర్, పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ గా ఆయన ఉద్యోగాన్ని పొందారు. ఈ సందర్భంగా ఉపేందర్ ను సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. మరిన్ని ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన ఉపేందర్ యువతకు ఆదర్శంగా నిలుస్తారని సర్పంచ్ అన్నారు. పట్టుదల, అంకితభావంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అన్నారు. గ్రామస్తులు కూడా ఈ సందర్భంగా ఆయనను అభినందించారు

## హెల్త్ మెగా క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలి

**అనంతగిరి మార్చి 03 ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలు మెగా క్యాంపును ప్రజల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ ఓ ప్రకటన ద్వారా కోరారు.ప్రజా ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.మెగా క్యాంపులో గైనకాలజీ చిన్నపిల్లల వైద్యులు కంటి వైద్యులు దంత వైద్యులు,ఎముకల వైద్యులు ఇలా ఆరు రకాల వైద్యులు అందుబాటులో అంటూ వైద్య సేవలు అధించిస్తారని తెలిపారు.అదేవిధంగా షుగర్ బీబీ ఇతర వ్యాధుల కొరకు జనరల్ మెడిసిన్ వంటి వైద్య సదుపాయాలు అందిస్తున్నమన్నారు.ఇట్టి సదవకాశాన్ని మండల ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మెగా వైద్య క్యాంపులు సంబంధించి వైద్య సిబ్బంది,వివిధ గ్రామ స్థాయి అధికారులు,సంఘబంధం సభ్యులు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చూడాలని సూచించారు.

## ఘనంగా హోలీ వేడుకలు



**మునగాల ,మార్చి 3, ప్రభాతవార్త :**

హోలీ వేడుకలు పురస్కరించుకొని మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద తార తమ్య భేదం లేకుండా హోలీ వేడుకల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామంలో హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ




రంగులు చల్లుకున్నారు. గ్రామ పురవీధుల గుండా రంగులు చల్లుకుంటూ సందడిగా ప్రశాంత వాతావరణం లో జరుపుకున్నారు. అనంతరం సాగర్ రెడ్ రెగ్యులేటర్ వద్దకు వెళ్లి ఈత కొడుతూ స్నేహితులు సరదాగా గడిపారు.




## ఘనంగా లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం



**నడిగూడెం, మార్చి 3, ప్రభాతవార్త:**

మండలంలోని రామాపురం గ్రామ సమీపంలో గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా, ఘనంగా జరిగింది. నడిగూడెం, మునగాల మండలాలలోని పలు గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించి భగవంతుడు కృపకు పాత్రులు అయ్యారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. అర్చకులు ఎంతో నిష్టతో కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామి వారి కళ్యాణం జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## మండలంలో ఘనంగా హోలీ



**నడిగూడెం, మార్చి 3, ప్రభాతవార్త**

:మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో హోలీ వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పిల్లలు పెద్దలు రంగులు చల్లుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామ వీధులన్నీ రంగులతో నిండిపోయాయి. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, రామాపురం, శ్రీరంగాపురం, చాకిరాల, రత్నవరం, సిరిపురం, వల్లపురం, చెన్నకేశవపురం తదితర గ్రామాలలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. పలువురు ప్రజాప్రతిని ధులు హోలీ వేడుకల్లో ఆ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున హోలీ సంబరాల్లో పాల్గొన్నారు న్నారు.

## శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ

**నడిగూడెం, మార్చి 3, ప్రభాతవార్త:**

రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. జనం ఎండ తీవ్రతకు తట్టుకోలేకపోతున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. దీంతో శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. పుచ్చకాయలను విపరీతంగా కొనుగోలు చేస్తున్నారు. జ్యూస్ సెంటర్లు గ్రామాలు, పట్టణాల్లో ప్రారంభిస్తున్నారు. వేసవిలో ఉపాధి కలుగుతుంది. దాహార్తిని తీర్చుకునేందుకు ప్రజలు జ్యూస్ తాగక తప్పడం లేదు. దీంతో ప్రధాన వీధుల్లో జ్యూస్ దుకాణాలను ప్రారంభించి ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతుండడంతో మధ్యాహ్నం 12 గంటలకు పరీక్ష పూర్తికాగానే విద్యార్థులు జ్యూస్ సెంటర్ వద్ద క్యూ కడుతున్నారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. ఉదయం, రాత్రి సమయాల్లో ఫ్యాన్లు, కూలర్లు ఉపయోగిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ఏసీని సైతం వినియోగిస్తున్నారు. కూలర్లు కొనుగోలు చేసే వారి సంఖ్య పెరుగుతుంది. కూలర్లు, ఫ్రిజ్లు, ఏసీలకు గిరాకి పెరిగింది. మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో విద్యుత్ వినియోగం పెరగనుంది.

## ఘనంగా హోలీ పండుగ వేడుకలు

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి3**



నిడమనూరు మండలంలోని అన్ని గ్రామాలలో నిడమనూరు మండల కేంద్రముతో పాటు అన్ని గ్రామాలలో మంగళవారం హోలీ వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. కుల మతాలకు భేదం లేకుండా సోదర భావంతో రంగులు చల్లుకున్నారు. ఈ వేడుకలలో ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొనిహోలీ వేడుకలు సాంప్రదాయంగా మండలంలో ప్రశాంతంగాజరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మే రెడ్డి ప్రణతి వెంకట్ రాహుల్ దంపతులు, మాజీ ఎంపిటిసి లు మెరుగు మధు, విశ్వనాధుల రమేష్, డాక్టర్ కాశీనాథ్, పంతులు తుకారం, సాయి, పంతులురాకేష్, లోకేష్, సంజయ్, సోమారపు శ్రీనివాస్ చిన్న నాగరాజు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుడ్లు అరెస్ట్

**హాలియా (తిరుమలగిరి సాగర్)మార్చ్ 03. ప్రభాతవార్త**

: మండల పరిధిలోని రంగుండ్ల గ్రామ శివారులో మంగళవారం మధ్యాహ్నం పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డబ్బులు బెట్టింగ్‌గా పెట్టి పేకాట ఆడుతుండగా ఎస్ఐ కే.వీరశేఖర్ ఆధ్వర్యంలో దాడి నిర్వహించారు.అంగోతు హనుమ !! పీపీఎం, అంగోతు దీప్లా, అంగోతు నాగ, రమావత్ హాతీరం ను పోలీసులు పట్టుకోగా, అంగోతు బాలు, అంగోతు పాండు, అంగోతు చిట్టిబాబు, కాట్రోతు రమేశ్, అంగోతు నాగు పరారయ్యారు.వారి వద్ద నుంచి రూ.3,200 నగదు, రెండు సెల్‌ఫోన్లు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు అని ఎస్ఐ కె.వీరశేఖర్, తెలిపారు

## జమ్మన కోట లో చలివేంద్రం ను ప్రారంభం




**తిరుమలగిరి సాగర్ మార్చ్ 03: ప్రభాతవార్త**

: మండలంలోని జమ్మబకోట తండాలో జమ్మన కోట గ్రామ వాసి ఆర్మీ జవాన్ రమావత్ లక్ష య్ నాయక్ సహాయ సహకారంతో బస్ స్టాప్ లో చలివేంద్రం ను నాగార్జున పేట గ్రామ సర్పంచ్ ఆంగోత్ శ్రీను నాయక్ ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయ కులు ర మావ త్ కొండ నాయక్, రంగా నాయక్,మెగ్యా నాయక్, రాములు నాయక్, విజయ్, జటావత్ బిక్కు నాయక్,రామ్ నాయక్, బాలు నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండలంలో ఘనంగా హోళీ సంబరాలు



**గుర్రంపోడు,మార్చి 03, ప్రభాతవార్త**

: గుర్రంపోడు మండలంలో మంగళవారం రంగుల వసంత కేళీ హోళీ పర్వదినం సందర్భంగా హోళీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పరస్పరం ఒకరికొకరు రంగులు చల్లుకొని హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కుల,మత వర్గ భేదాలు లేకుండా అందరూ సోదర భావంతో చెడుపై మంచి సాధించిన విజయ సంకేతంగా పరస్పరం ఒకరికొకరు రంగులు చల్లుకొని హోళీ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకోవడం ఆనందదాయకంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## న్యాయశాఖ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పని చేయాలి



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 3**

న్యాయశాఖ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే న్యాయవ్యవస్థ ప్రతిష్ట పెరుగుతుందని తెలంగాణ లోకాయుక్త న్యాయమూర్తి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన తెలంగాణ లోకాయుక్త న్యాయమూర్తి రాజశేఖర్ రెడ్డిని స్థానిక విజయ విహార్ అతిథిగృహంలో మంగళవారం న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాతంగి వీరబాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నాయకులతో లోకాయుక్త న్యాయమూర్తి పలు విషయాలపై సలహాలు సూచనలు ఇచ్చారు. లోకాయుక్త న్యాయమూర్తిని కలిసిన వారిలో న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు గిరి,సాగర్,మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మ్మయాత్ర భిక్షువులచే బుద్ధవనములో ప్రత్యేక ప్రార్థనలు

**నాగార్జునసాగర్ ప్రభాతవా మార్చి 3:**

దమ్మ పాదయాత్ర బౌద్ధ భిక్షువులు బుద్ధ వనములోని ధ్యాన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహించారు. కర్ణాటక గుల్బర్గా బుద్ధ విహార నుండి ప్రారంభమైన దమ్మయాత్ర బుద్ధవనం చేరుకొనిన దమ్మయాత్ర ముగింపు ఉత్స వాలలో భాగంగా మంగళవారం గగన్ మాలిక్ ఫౌండేషన్ అధ్యక్షులు గగన్ మాలిక్ ఆధ్వర్యంలో మహాస్తూపంలోని ధ్యాన మందిరంలో థాయిలాండ్ దేశం నుంచి తీసుకొచ్చిన ప్రత్యేక సామాగ్రి తో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధునికి బుద్ధ జ్యోతులను వెలిగించారు. అనంతరం ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ధమ్మా యాత్రలో పాల్గొన్న థాయిలాండ్, భారతదేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు ఇతర బౌద్ధ మతస్తులు థాయిలాండ్ రాజ కుటుంబంతో కలిసి నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. నాగార్జునకొండ మ్యూజియంలో మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ బౌద్ధ భిక్షులందరికీ మ్యూజియంలో భద్రపరిచిన బుద్ధ ధాతువులను వీక్షి ంచే అవకాశాన్ని కల్పించారు. నాగార్జునకొండ మ్యూజియంలో భద్రపరిచిన బుద్ధ దాతువులను దర్శించి బౌద్ధ భిక్షువులు, బౌద్ధ మతస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వీరు నాగర్జున కొండలోని పునర్నిర్మిత మహాస్థూపాన్ని, సింహల విహారాన్ని సందర్శించారు. వీరితోపాటు బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, బుద్ధవనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యామ్ద్ సుందర్ రావు , స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జున సాగర్ వార్త

## ఘనంగా హోలీ సంబరాలు

**మోతె, మార్చి 3 ప్రభాత వార్త**



...మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఉదయం నుంచే యువత, మహిళలు, చిన్నారులు రంగులతో వీధుల్లోకి వచ్చి సందడి చేశారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు,నృత్యాలు చేస్తూ హోలీ వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.స్నేహితులు, బంధువులు పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నా-పెద్ద తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొనడంతో సంబరాలు అంబరాన్నంటాయి.

## ఉపాధ్యాయ వృత్తిని అవమానించిన ఆకునూరి మురళీ.

తీకుల్ల సాయిరెడ్డి.తెలంగాణ విద్యా కమిషన్ ఉపాధ్యాయ వేతనాల తగ్గింపు ప్రతిపాదన చేయడం ఉపాధ్యాయ వృత్తికి అవమానకరమని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం, తెలంగాణ ప్రాంత పూర్వ అధ్యక్షులు తీకుల్ల సాయిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు.ఉపాధ్యాయులకు ఇచ్చేది వేతనం కాదు, గౌరవభృతియని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారానే పేదలకు విద్య అందుతుందని, కమిషన్ నివేదిక పేద వర్గాలకు నష్టం కలిగించేలా ఉందన్నారు.10వ తరగతికి బోర్డు పరీక్షలు లేకుండా 12వ తరగతిలో మాత్రమే నిర్వహించడం సరికాదని, ఫెయిల్ అయిన వారికి ప్రత్యేక శిక్షణతో మళ్లీ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఉత్తీర్ణత శాతం 35!! సరిపోతుందని, వసతులు లేకుండా మార్కులు పెంచడం పేదలకు అన్యాయం అవుతుందన్నారు.ముఖ్యమంత్రి ఈ నివేదికను పరిగణలోకి తీసుకోకుండా, నిపుణులతో కొత్త కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## ఆనందోత్సవాల మధ్య హోలీ వేడుకలు

**త్రిపురారం, మార్చి 3. ప్రభాతవార్త:.**



రంగుల పండగ హోలేని మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో సంప్రదాయబద్ధంగా ఆనందో త్స వాల మధ్య. ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్న, పెద్ద ఆడ, మగ తేడా తెలియకుండా వ యో బేధం లేకుండా పరస్పరం రంగులు చల్లుకుంటూ అభినందనలు తెలుపుకుంటూ హోలీ వేడుకలు నిర్వహించుకున్నారు. కాలుష్యరహి త నివారణకు సాధు సిద్ధమైన రంగులను వినియోగించడం పై అవగాహన కల్పించారు. వేద పండితులు ఈనెల 4న హోలీ వేడుకలు జరుపుకోవాలని చెప్పినప్పటికి చంద్రగ్రహణం ప్రారంభం కంటే ముందే మంగళవారం హోలీ వేడుకలు జరుపుకున్నారు. చంద్రగ్రహణం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాలను మూసివేసి సంప్రోక్షణ అనంతరం తిరిగి దేవాలయాల్లో తెరిచి భక్తులు పూజలు నిర్వహించారు. మానవులు ప్రతినిత్యం వివిధ రకాల పని ఒత్తి డి ల వల్ల ప్రశాంతత కోల్పోయిన తరుణంలో ఇలాంటి వేడుకలతో మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు మానవ, స్నేహ సంబంధాలు పెంపొందించుకునే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొన్నారు.

# మా సర్కార్ బడికి సాటిరాదు ఏ కార్పొరేట్ బడి



### ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత తల్లిదండ్రులు గ్రామస్థుల సహకారంతోనే మా బడి అభివృద్ధి

చింతపల్లి, మార్చి3, ప్రభాతవార్త:

"మా సర్కారు బడికి సాటి రాదు ఏ కార్పొరేట్ బడి" అని నినదిస్తూ మండలంలోని అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాలగా మండల పరిధిలోని కురంపల్లి మండల ప్రాథమిక పాఠశాలను ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి తీర్చిదిద్దారు. కురంపల్లి ప్రాథమిక పాఠశాలలో 2024-25 సంవత్సరంలో కేవలం 47మంది విద్యార్థులు విద్యను అభ్యసించగా, గత విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి పూర్తి చేసుకుని 12 మంది విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వెళ్లిపోగా 35 మంది మాత్రమే మిగిలారు. 2025-26 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లకోసం వేసవికాలంలో ముందస్తు బడిబాట నిర్వహించారు., గ్రామస్తులు ఉదయమే ఉపాధిహామీ పనులకు వెళుతుండటంతో వారి చెంతకే వెళ్లి ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న వసతులపై అవగాహన కల్పిస్తూ నైపుణ్యంగల ఉపాద్యాయులు పిల్లలకు పాఠాలు బోదిస్తారని తెలియజేశారు. లక్షల రూపాయలు పోసి ప్రైవేట్లో చదివించేకన్నా అన్నీ ఉచితంగా అందిస్తున్న సర్కార్ బడిలో చేరాలని కోరారు. గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఓపెన్ ఛాలెంజ్ పేరిట తమ పాఠశాల విద్యార్థులతో ప్రైవేట్ స్కూల్ పిల్లలు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్‌లో పోటీ పడాలని పిలుపునిచ్చారు. తమ పాఠశాల విద్యార్థులకంటే బాగా చదవితే 2వేలు బహుమానం ఇస్తామని, లేదంటే వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సోషల్ మీడియా ద్వారా, బడిబాట ద్వారా చాలెంజ్ చేసి మండలంలోనే అత్యధిక అడ్మిషన్లు పొందిన పాఠశాలగా నిలిపారు ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి.

తాను వచ్చిన విద్యా సంవత్సరంలో విద్యార్థుల తల్లిదండ్రుల, గ్రామస్థులతో సమావేశం ఏర్పాటుచేసి పాఠశాలలో గర్ల్స్ టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, రన్నింగ్ వాటర్ ఏర్పాటు చేయించి. విద్యార్థులకు ఇంగ్లీష్‌పట్ల ఎక్కువగా శ్రద్ధ తీసుకోవడం వారి స్థాయికి తగినట్లుగా జీకే ఎగ్జామ్స్ నిర్వహించి, చదువులోనే కాకుండా విద్యార్థులలో గల సాంస్కృతిక, ఆటలు, పాటతో అందరి మన్ననలు పొందామని నారాయణరెడ్డి తెలిపారు. డాన్స్ చేసుకోవడానికి స్టేజిని ఏర్పాటి చేయడం జరిగిందని, ప్రస్తుతం ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ కృషితో 20లక్షలతో కాంపౌండ్‌వాల్ నిర్మాణం పనులు జరుతున్నాయన్నారు.

2026 -27 సంవత్సరంలో కురంపల్లి గ్రామంలో ఏ ఒక్క విద్యార్థి కూడా ప్రైవేట్ పాఠశాల పోకుండా చేస్తామని తెలియజేస్తున్నారు. ( "ప్రభుత్వ బడులే ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు" అనే నినాదంతో ముందుకు సాగారు, దీంతో 2025 -26 విద్యా సంవత్సరంలో 92మంది విద్యార్థులు ఈ పాఠశాలలో ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్నారు. మండలంలోని ఏ ప్రాథమిక పాఠశాలలో లేనంత విద్యార్థులు ఉండడం విశేషం.

అర్హత , అంకితభావం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు సహ ఉపాధ్యాయులు స్థానికులను కోరారు. . మధ్యాహ్న భోజనానికి విద్యార్థులకు ప్రభుత్వం అందించే కొలత ప్రకారం మేనుకు అదనంగా అందిస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలోనే కూరగాయలు, ఆకుకూరలు పండించే దిశగా చర్యలు చేపట్టమని విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో మన ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించేలాగా చేయడమే తమ వంతు కర్తవ్యమని 2026-27విద్యా సంవత్సరానికి 100మందికి పైగా విద్యార్థులు అడ్మిషన్ వచ్చే విధంగా కృషి చేస్తామని నారాయణ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది చైతన్య, ప్రణిత, ఆశరాణి, రాధ, సుజాత, పేర్కొన్నారు. అనుభవం, అంకితభావం అర్హత కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులచే నిర్వహించబడుతున్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## భీమా చెక్కు అందజేత



రాజాపేట, మార్చి 3 ప్రభాతవార్త

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద మరణించిన లబ్ధిదారుని నామినికి భీమా చెక్కును మంగళవారం అందజేశారు. మండలంలోని నెమిల గ్రామానికి చెందిన పాల సిద్ధులు ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందాడు. నామిని పాల స్వాతికి రెండు లక్షల రూపాయలు బీమా సొమ్ము క్లెయిమ్ చేయడం జరిగినదని బ్రాంచ్ మేనేజర్ రవితేజ తెలిపారు. గ్రామ సర్పంచ్ పులి రాజు ఆధ్వర్యంలో స్వాతికి బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు



మోటకొండూర్, మార్చ్ 03, ప్రభాతవా

మ్తండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో హోలీ పండుగ మంగళవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు. వాడవాడలా హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. కాలనీల్లోని ప్రధాన కూడళ్ల వద్దకు కాలనీవాసులు చేరుకుని రంగులు చల్లుకున్నారు. చిన్నారులు, యువత, పెద్దలు స్నేహి తుల వద్దకు వెళ్లి రంగులుచల్లు కున్నా రు. బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఒకరినొకరు రంగులు చల్లుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతకుముందు సోమవారం రాత్రి కామ దహనం నిర్వహించారు.

## మర్రిగూడలో కనువిందు చేసిన చంద్రగ్రహణం



మర్రిగూడ మార్చి 3 ప్రభాతవార్త

మర్రిగూడ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం ఐదు గంటల 40 నిమిషాలకు చంద్రగ్రహణం కనువిందు చేసింది చంద్రగ్రహణం నేపథ్యంలో మండల ప్రజలు హోలీ వేడుకలు ముందస్తుగా నిర్వహించుకున్నారు ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తున్న శివన్నగూడెం గ్రామంలో శ్రీ నీలకంఠ రామ స్వామి రథోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రహణ సమయంలోపే ముగించారు జాతర సందర్భంగా సాయంత్రం గ్రహణ సంప్రోక్షణ అనంతరం స్వామివారి గర్భగుడిని తెరిచి సుమారు రాత్రి ఎనిమిది గంటల సమయంలో భక్తులకు దర్శనమిచ్చే విధంగా ఏర్పాటు చేశారు ప్రధాన ఆలయాల్లో గ్రహణ అనంత రం ఆలయాలను శుద్ధిచేసి భక్తులకు దర్శించుకునే అవకాశం కల్పించారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు

కొండమల్లేపల్లి, మార్చి3, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. రంగులను పూసుకొని పిల్లలు, పెద్దలు అందరూ సంబరాలు చేసుకున్నారు, అధ్యక్షులు నెలంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇల్లు రంగులతో అలంకరించబడితే అది దీపావళి, ఇంటివాళ్లు రంగుల్లో ముంచబడితే అది హోలీ, దీపావళిలో అగ్ని (ప్రకాశం) ఉంది, హోలీలో నీరు (రంగులు) ఉన్నాయని, దీపావళి భగవంతుని పండుగ అయితే, హోలీ భక్తుని పండుగ అన్నారు. బయట వెలుగు ప్రసరించినప్పుడు అది దీపావళి, మన అంతర్మనస్సు వెలిగినప్పుడు అది హోలీ అని ప్రేమకు, సోదరభావానికి ప్రతీకగా నిలిచే మన భారతీయ సంస్కృతిలోని మహా పర్వదినమైన హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ సెక్రటరీ మారం వెంకటేశ్వర్లు, కోశాధికారి మిర్యాల నగేష్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు సముద్రాల స్వప్న, కోశాధికారి దొడ్డి రమదేవి, నగేష్, మధు, శ్రీనివాస్, జగన్, నరసింహ, శ్రీనాథ్, భూషణ్, శంకర్, విజయ్, వెంకటేశ్వర్లు, అజయ్, శోభన్‌బాబు, ప్రసన్న, రత్నకుమారి, స్వాతి, ఝాన్సీ , భార్గవి, శోభా, నాగలక్ష్మి, జ్యోతి, లహరి, శ్రీనిధి, మాధవి, హారతి, ఉమా, మోనిక, పద్మ , ఝాన్సీ అశ్వని, ప్రవల్లిక, సరిత, సుష్మిత, రజిత, శ్వేత, పావని తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీ నీలకంఠ రామస్వామి బ్రహ్మోత్సవాలు



మర్రిగూడ మార్చి 3, ప్రభాతవార్త :

మర్రిగూడ మండలం చర్లగూడెం (శివన్న గూడెం) శ్రీ నీలకంఠ రామ స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వాహకులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సిరి ప్రగడ ఆనందరావు ఆధ్వర్యంలో స్వామి వారి రథోత్సవాన్ని పురోహితుల సమక్షంలో ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా శివన్నగూడ గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి సమక్షంలో భక్తుల కోసంఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారి జయరామయ్య ముఖ్యఅతిథిగా హాజరై బ్రహ్మోత్సవాలను తిలకించి స్వామివారి ప్రసాదములు స్వీకరించారు. అనంతరం దేవాలయ అభివృద్ధిని ప్రాజెక్టు నిర్మాణం లోగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతోమరింత అభివృద్ధి చేసేందుకు చర్చించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సిరి ప్రగడ వినోద రావు, రవీందర్రావు, రాజేందర్ రావు, మహేందర్ రావు, రాహుల్, శ్రీధర్ రావు, సుధీర్ రావు, గోపాల్, మరి గూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాల్ మార్కెట్ ఉపాధ్యక్షులు నక్క శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి యాదయ్య చంద్రయ్య, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## స్నేహమే జీవితం శాశ్వతం



మర్రిగూడ మార్చి 3 ప్రభాతవా ర్త

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల వెంకీ లక్ష్మయ్య కూతురు సుమలత భర్త ఇటీవల మృతి నొందారు. దామెర భీమనపల్లి గ్రామంలో 10వ తరగతి చదువుకున్న సుమలత క్లాస్మేట్స్ మంగళవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. వారంతా కలిసి సమకూర్చిన 30 వేల రూపాయలను సుమలతకు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేయడం పట్ల స్నేహమే జీవితం శాశ్వతం అని పలువురు స్నేహితులను కొనియాడారు ఈ కార్యక్రమంలో క్లాస్మేట్స్ పార్వతి రజిని శంకరమ్మ కల్పనా వనజాత లింగయ్య శంకరు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం సర్పంచ్ అందజే త

లెంకలపల్లి గ్రామానికి చెందిన తిప్పర్తి ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించింది గ్రామ సర్పంచ్ అయిత గోని పద్మ వెంకటయ్య గౌడ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మేఘన మల్లేశా తదితరులు గ్రామస్తులుపాల్గొన్నారు



# రంగుల కేళి...సంబరాల హోళీ

## ఉత్సాహంగా రంగుల పండుగ
## రంగులు చల్లుకున్న చిన్నాపెద్ద
## వీధుల్లో సందడి చేసిన యువత



**చిట్యాల రూరల్, మార్చి 03, ప్రభాతవార్త :** రంగుల పండగ హోళీ వేడుకలను చిట్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నాపెద్ద, ఆడామగ తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సంబరాల్లో మునిగి తేలారు. సోమవారం రాత్రి కామదహనంతో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హోళీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే యువతీయువకులు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ రంగునీళ్లు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు. హోళీ.. హోళీరె రంగ్ హోళీ.. చమకేళిరే హోళీ.. అంటూ చిందులు వేశారు. పల్లెలో ఏ వీధిలో చూసినా హోళీ వేడుకలు కనువిందు చేశాయి. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హ్యాపీ హోళీ అంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. చిన్నారులు, యవతీయువకులు, పెద్దలు కలిసి డీజే నృత్యాలతో ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు. పలువురు మహిళా కళాకారులు గ్రామాల్లో ఇల్లుల్లూ తిరిగి తమ కళాపాండిత్యాన్ని ప్రదర్శించి విరాళాలు సేకరించారు. పెద్దకాపర్తిలో హోళీ వేడుకలు.. మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నాపెద్దా తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గత సంవత్సరాల్లాగే ఈ సారి కూడా గ్రామస్థులు ఎంతో





ఉత్సాహంతో హోళీ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాటం వెంకటేశం మాట్లాడుతూ హోళీ పండుగ అనేది కేవలం రంగుల సంబరం మాత్రమే కాదు, మనసులను కలిపే పండుగ అన్నారు. కులమత భేదాలు మరిచి అందరం ఒక్కటిగా కలిసి జరుపుకోవడం మన ఐక్యతకు ప్రతీక అన్నారు. యువత ఈ ఆనందాన్ని శాంతియుతంగా, సురక్షితంగా కొనసాగించాలని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, కురు యాదయ్య, సాగర్ల నాగరాజు, ఆనగంటి నరేష్, తెల్సూరి నర్సింహ, ఏర్పుల నర్సింహ, నూతి వెంకటేశం, తెల్సూరి సైదులు, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.




# రక్తదాత ప్రాణదాతతో సమానం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 03**



రక్తదాత ప్రాణదాత తో సమానం అందుకే ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి స్వరాభి శ్రీనివాస్ అన్నారు.దాదాపు 35 సార్లు రక్తదానం చేసి ఎందరో ప్రాణాలు నిలిపి మరెందరుకు ఆదర్శంగా నిలిచినటువంటి సామాజిక స్పృహ కలిగిన రామోజీ శ్రీకాంత్ జన్మదిన సందర్భంగా మంగళ వారం పట్టణ కేంద్రంలో ఆర్.ఎం.పి పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకును రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సీనియర్ ఆర్ ఎం పి డా. పాల్వాయి భాస్కర్ రావు అన్నారు.కార్యక్రమంలో డా. పాల్వాయి ప్రసాద్, డా నారాయణ, డా చంద్రమోళి, నగేష్, నగేష్ చారి, పసునూరి యాదిరెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాలతో రంగుల పండుగ

**చిట్యాల, మార్చి 03, ప్రభాతవార్త**



రంగుల పండుగ హోళీ సందర్భంగా చిట్యాల పట్టణంలో మంగళవారం ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే కాలనీలలోని వీధులలో రంగుల కాంతులతో కళకళలాడగా, చిన్నా-పెద్దలు తేడా లేకుండా అందరూ హోళీ వేడుకల్లో పాల్గొన్నారు.కాలనీవాసులు ఒకరికొకరు రంగులు పులుముకుని "హ్యాపీ హోళీ" అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. యువకులు డీజే పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేయగా, చిన్నారులు రంగుల తుపాకులతో ఆడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని పరస్పరం తీపి పదార్థాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ హోళీ పండుగ మనుషుల మధ్య ఉన్న విభేదాలను దూరం చేసి స్నేహభావాన్ని పెంపొందించే పర్వదినమని పేర్కొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**చిట్యాల రూరల్, మార్చి 03, ప్రభాతవార్త :**



భర్త చేసిన అప్పుల విషయంలో జరిగిన గొడవ మనస్తాపానికి దారి తీసి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామానికి చెందిన పావనికి సుంకెనపల్లి గ్రామానికి చెందిన బొజ్జ శేఖర్ తో గత కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. ఇటీవల బొజ్జ శేఖర్ లారీ కొనుగోలు చేసి అప్పుల పాలయ్యాడు. ఈనేపథ్యంలో భార్యభర్తలు ఇద్దరూ ఫిబ్రవరి 25వ తేదీన గొడవపడ్డారు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఇంటిలో ఉన్న టర్పెంటైన్ ఆయిల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో తీవ్ర గాయాలపాలైన ఆమెను వెంటనే హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ పావని (35) మంగళ వారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి తండ్రి పల్లెర్ల సాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు.

# ఆదర్శంగా నిలుస్తున్న భజన బృందం సభ్యులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 03**



ఎల్లారెడ్డి గూడెంలోని శ్రీ శివరామ భక్త అంజనేయా భజన బృందం సభ్యులు తమ సేవాభావంతో మరోసారి ఆదర్శంగా నిలిచారు. భజన బృందం సభ్యురాలు చిక్కుల్ల గీత గారి తండ్రి చిక్కుల్ల వెంకటయ్య గారు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న బృందం సభ్యులు, వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా భజన బృందం తరఫున బాధిత కుటుంబానికి 100 కిలోల బియ్యాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి, ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు అవసరమని, కష్టకాలంలో ఒకరికి ఒకరు అండగా నిలవడం మన బాధ్యత అని వారు పేర్కొన్నారు.భక్తి సేవతో పాటు సామాజిక సేవలోనూ ముందుండే శ్రీ శివరామ భక్త అంజనేయా భజన బృందం సభ్యుల చర్యకు గ్రామస్థులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# మంగపేట మండలంలోని ఆలయాల తాత్కాలిక మూసివేత

**మంగపేట మార్చి3, ప్రభాత వార్త.**



మంగపేట మండలం లోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం, కమలాపురం గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీసీతారామ చంద్రస్వామి, హనుమాన్ టెంపుల్, లక్ష్మీగణపతి గుడి, రాజపేట లక్ష్మీపురం లో శ్రీనాగులమ్మ ఆలయం, మండలం. ములుగు జిల్లా బోరు నర్సాపురం శ్రీ కోదండ రామాలయం, బ్రెమ్మంపేట, కొత్తపేట, అఖినేపల్లి మల్లారం, రాజుపేట ఒడగూడెం, పాలాయి గూడెం గ్రామాల్లోని ఆలయాలల్లో చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు. ఆరాధన.నివేదన చేసి ఉదయం 8.30గంటలకు ద్వారా బంధనం చేశారు. మళ్ళీ బుధవారం ఉదయం తిరిగి సంప్రోక్షణ అనంతరం ఆలయాలల్లో భక్తులకు దర్శనం కల్పించనున్నారు.

# నాగలక్ష్మీ ఆలయంలో చోరీ

## వరుస దొంగతనాలతో భయాందోళన లు
## పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని వినతి

**ప్రభాత వార్త ఏటూర్ నాగారం మార్చ్ 3:** మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపురం నాగలక్ష్మి దేవాలయం లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. తాళం వేసి ఉన్న ఆలయ తలుపులని పగలకొట్టి అందులో ఉన్న విగ్రహాలు, విలువైన వస్తువులు దొంగలించారు .విగ్రహాల విలువ సుమారు 20,000 రూపాయలు వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు. వరుస దొంగతనాలతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. పోలీసులు రాత్రివేళ పెట్రోలింగ్ నిర్వహించాలని, దొంగతనాలకు పాల్పడిన దుండగులను త్వరిత గతిన గుర్తించి కఠిన శిక్ష విధించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రంజాన్ ప్యాకేజ్ పంపిణికి ఈద్గా కమిటీ ఏర్పాట్లు

: దేవరకొండ, మార్చి 03, ప్రభాత వార్త :

దేవరకొండ ఈద్గా, మక్కా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రంజాన్ ప్యాకేజ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఈద్గా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీమోద్దీన్, ఎండి ఇలియాస్ పటేల్ లు మంగళవారం వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగను అందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలనుండి రంజాన్ ప్యాకేజ్ పంపిణి చేస్తున్నామని, ప్రతి సంవత్సరం వితంతువులకు, వికలాంగులకు, అర్హులైన వారికోసం రంజాన్ ప్యాకేజ్ అందిస్తున్నామన్నారు ఈ ఒక్కో ప్యాకేజీ విలువ రూ.1400 ఉంటుందని, ఇందులో 16 రకాల పండుగ సామాగ్రి ఉంటుందని నగర వ్యాప్తంగా దాదాపు 500 కుటుంబాలకు ఈ ప్యాకేజీ అందిస్తా మన్నారు. ఈ ప్యాకేజీకి జకాత్ రూపంలో పలువురు ఆర్థికంగా సహ కరిస్తున్నారని వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదములు తెలుపు



తున్నాము. ఈ నెల 15 లేదా 16 న స్థానిక మక్కా మస్జీద్ లో ప్యాకేజీ పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో గౌరవ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, అబ్దుల్ ఖదీర్, యండి ఖుద్రతుల్లా, ఖాజా మైనోద్దీన్, షబ్బీర్, సయ్యద్ దస్తగిర్, యండి సలీమ్, ఎండి షకీల్, ఎస్ కె బురాన్, యండి ముజీబ్, మహ్మద్ అఫ్రోజ్, జాఫర్ ఖాన్, ఇల్యాస్ బాబా, యండి ఖైసర్, షఫీ ఉల్లా, ఇస్మాయిల్ అజ్మత్, జాకిర్, ఉన్నారు.




# ఐక్యత సందేశాన్ని అందించే రంగుల పండుగ హోలీ

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ మార్చి 03, ప్రభాత వార్త:** అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలసి సంతోషంగా జీవించాలనే ఐక్యతా సందేశాన్ని అందించే రంగుల పండుగ హోలీ సందర్భంగా వేలాది ప్రజల మధ్య అంబరమంటిన వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉత్సాహంగా పాల్గొన్నారు. హోలీ పండుగ పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి ప్రజలకు హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఈ రంగుల వసంతోత్సవం ప్రతి ఇంట ఆనందం నింపాలని, ప్రతి హృదయంలో స్నేహం, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ ప్రజలతో కలిసి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.

# ఎంజీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ ఉత్సవాలు

నల్గొండ రూరల్ మార్చి 03, ప్రభాత వార్త:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం శాఖ ఏబీవీపీ ఆధ్వర్యంలో హోలీ ఉత్సవాలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించ బడ్డాయి. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం రంగులు చల్లుకుంటూ సాంప్రదాయబద్ధంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఏబీవీపీ అధ్యక్షులు హనుమాన్ మాట్లాడుతూ... హోలీ పండుగ ఐక్యత, స్నేహ భావానికి ప్రతీక అని తెలిపారు. భేదాభిప్రాయాలను పక్కనబెట్టి విద్యార్థులంతా కలిసిమెలిసి ముందుకు సాగాలని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మోహన్, అజయ్, మోనేష్, సతీష్, విజయ్, సంపత్, వెంకటేష్, సుధీర్, నగేష్, శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రంగుల కేళి హోలీ

## - నార్కెట్‌పల్లిలో ఉత్సాహంగా సంబరాలు





**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ 03** నార్కెట్ పల్లి మండలంలో హోలీ పండుగను రంగుల కేళిగా ఘనంగా జరుపుకున్నారు. గ్రామమంతా ఉత్సాహంతో కళకళలాడగా, చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. వీధులన్నీ రంగుల హరివిల్లులా మారి పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ సర్పంచ్ జెర్రిపోతుల భరత్ కుమార్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి రంగులు చల్లుకుంటూ సంబరాల్లో భాగమయ్యారు. అంతకుముందు సోమవారం రాత్రి కామ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "హోలీ పండుగ మనలో ఐక్యత, స్నేహభావం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పండుగ. ప్రతి ఒక్కరూ ఆనందంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలి" అని కోరుతూ గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ యువత సంఘాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, మహిళలు సంప్రదాయ వంటకాలు తయారు చేసి పరస్పరం పంచుకున్నారు. పోలీసుల పర్యవేక్షణలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పండుగ ప్రశాంతంగా ముగిసింది. మొత్తంగా నార్కెట్‌పల్లిలో రంగుల కేళి హోలీ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరిచిన సందర్భంగా నిలిచింది. ప్రకృతి రంగులతో, మనసులు ప్రేమతో నిండిన ఈ హోలీ పండుగ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరిచింది. "రంగుల హోలీ"గా పేరుగాంచిన ఈ పండుగ మరింత సంతోషం, శాంతి, స్నేహాన్ని అందరికీ అందించాలని ప్రజలు ఆకాంక్షించారు.

# ఘనంగా హోలీ పర్వదిన వేడుకలు

కట్టంగూర్, మార్చి 3, ప్రభాతవార్త,



మండల కేంద్రమైన కట్టంగూర్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ప్రజలు, యువకులు, కుటుంబ సమేతంగా ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వందలాదిమంది కుటుంబ సభ్యులు మహిళలతో సహా, చిన్నపిల్లలతో రంగులు వేసుకుంటూ తమదైన శైలిలో శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా, తదుపరి ఆనందము ఐక్యతను స్వాగతించడానికి ఈ హోలీ పండుగను జరుపుకుంటారని నానుడి. కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా తరలి వెళ్లి ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో సర్పంచ్ ముక్కాముల శ్యామలశేఖర్ ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

# పారిశుద్ధ్య కార్మికులతో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి హోలీ సంబరాలు

### మేయర్ కు హోలీ శుభాకాంక్షలు తెలిపిన వివిధ ఉద్యోగ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక డివిజన్ ప్రజలు



**నల్లగొండ, మార్చి 3 ప్రభాతవార్త:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు హోలీ సంబరాలు నిర్వహించారు. మంగళవారం పారిశుద్ధ్య కార్మికు లంతా తమ విధులు నిర్వహిస్తూ మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డికి హోలీ శుభాకాంక్షలు తెలిపి రంగులు పూశారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులందరికీ మేయర్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వివిధ ఉద్యోగ సంఘాలు, పిఆర్ టియు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మున్సిపాలిటీలోని వివిధ డివిజన్ల ప్రజలు మేయర్ దంపతులను కలిసి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. హోలీ సంబరాలను ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

# వార్షికోత్సవానికి ముస్తాబైన దేవాలయం

**చిట్యాల, మార్చి 03, ప్రభాతవార్త** చిట్యాల పట్టణంలోని శ్రీకనకదుర్గా ఆలయం 23వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరు అవుతున్నారని చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, గణపతి పూజ, స్వస్తి వాచనం నిర్వహించనున్నారు. అనంతరం మంటపారాధన, దుర్గా హోమం, మంత్రపుష్పం వంటి విశిష్ట కార్యక్రమాలు చేపట్టనున్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ప్రసాదం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

హోలీ సంబరాలలో భాగంగా మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరిలో నాయకులు, కార్యకర్తలతో కలిసి రంగులు జల్లుతూ, బ్యాండ్ మేళా మధ్య డ్యాన్సులు చేస్తూ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.ముందుగా నియోజక వర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని, ప్రతీ పండగకు ప్రత్యేకత ఉంటుందని కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఆనందంగా జరుపుకునేది హోలీ అని అన్నారు. అనంతరం పట్టణంలో ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ వాడవాడలా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సంబరాలలో మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ మంజుల వెంకటేష్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంప్రదాయాలకు దూరమవుతున్న హోలీ సంబరాలు

.సోషల్ మీడియా లోనే సాంప్రదాయాలు
.వినోదాల వేదికగా మారుతున్న పండుగలు.
మళ్లీ పండుగ వైభవం.. మనందరి బాధ్యత.

**మోత్కూర్, మార్చి 03 ప్రభాతవార్త:**

ఒకప్పుడు గ్రామీణ జీవన విధానంలో భాగంగా, ఆనందోత్సాహాల నిండుగా జరుపుకునే హోలీ పండుగ ఇప్పుడు రూపురేఖలు మార్చుకుంటోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా సాంప్రదాయ పద్ధతులు క్రమంగా కనుమరుగవుతుండగా, విందులు వినోదాల వైపు యువత మొగ్గుచూపుతోంది.గతంలో హోలీ అంటే గ్రామమంతా ఒక్కటైపోయే వాతావరణం. యువత చెట్ల కింద చేరి మోదుగ పూలు, కుంకుమపువ్వు, గులాబీ రేకులతో సహజ రంగులు తయారు చేసుకునేవారు. పెద్దలు ఆశీర్వాదాలు ఇస్తూ, చిన్నవారు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ పండుగను కుటుంబసభ్యులతో కలిసి ఘనంగా జరుపుకునే ఆనవాయితీ ఉండేది. పరస్పర అభిమానం, స్నేహబంధాలు మరింత బలపడే సందర్భంగా హోలీ నిలిచేది.ఇప్పటి పరిస్థితి మాత్రం భిన్నంగా కనిపిస్తోంది.సహజ రంగుల స్థానంలో రసాయన రంగులు విస్తృతంగా వినియోగంలోకి వచ్చాయి. చెట్ల కింద సంప్రదాయ ఆటలు, పాటల స్థానంలో డీజే సౌండ్లు, మద్యం విందులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పండుగ ఉద్దేశ్యానికి విరుద్ధంగా కేవలం వినోదానికి పరిమితమవుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. స్టేటస్ కోసం, ఫోటోలు వీడియోల కోసం మాత్రమే పండుగ జరుపుకునే ధోరణి పెరుగుతోందని పెద్దలు అభిప్రాయపడుతున్నారు.సాంప్రదాయ పండుగలు మన సంస్కృతి, మన జీవన విధానానికి అద్దం పట్టేవి. కుటుంబ సభ్యుల కలయిక, గ్రామస్థుల ఐక్యత, సహజసిద్ధతకు దగ్గరైన ఆనందం, ఇవన్నీ పండుగల ద్వారా వ్యక్తమయ్యేవి. అయితే యాంత్రిక జీవిత శైలి, సంపాదనపైనే దృష్టి కేంద్రీకృతమవడం వల్ల కొత్త తరాలకు ఆ అనుభూతులు దూరమవుతున్నాయి. పల్లెల్లో ఒకప్పుడు కనిపించిన ఉత్సాహభరిత దృశ్యాలు ఇప్పుడు అరుదైపోతున్నాయి. సాంప్రదాయ పండుగలు అంటేనే కేవలం వాట్సప్ స్టేటస్ పరిమితమైంది. పండుగలు కేవలం ఆచారాలు మాత్రమే కాదు, సామాజిక బంధాలను బలపరిచే సాధనాలు కూడా. వాటి అసలైన ప్రాధాన్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. సహజ రంగుల వినియోగం, కుటుంబ కలయిక, సంప్రదాయ ఆటలు పాటలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా, పండుగల అసలు వైభవాన్ని తిరిగి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

## మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం

**మోత్కూర్, మార్చి 3 ప్రభాతవార్త;**

మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ స్వచ్ఛంద సంస్థలో పలు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, గనగాని శైలజ నర్సయ్య గౌడ్‌లను మంగళవారం ఘనంగా సన్మానించారు.స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో సంస్థ ప్రతినిధులు శాలువాలు, మెమెంటోలతో వారిని సత్కరించారు.ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్‌లు ధబ్బేటి సోంబాబు, గంధం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా మన మోత్కూర్ గ్రూప్ ద్వారా సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటూ, నిరుపేదలకు అండగా నిలిచిన వారు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షి ంచారు.సన్మానితులు మాట్లాడుతూ, వాట్సప్ గ్రూప్ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకమై పనిచేయడం తమకు సామాజిక స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎం. సోమయ్య, బద్ధం నాగార్జున రెడ్డి, మర్రి జయశ్రీ, గుజ్జ నరేశ్, కోమటి జనార్ధన్, లెనిన్, బద్ధిశెట్టి సంతోష్, సోమనర్సయ్య, సీనియర్ జర్నలిస్టులు ఎస్.ఎన్. చారి, కాయితాల నర్సిరెడ్డి, మోత్కూర్ ప్రదీప్ శర్మ, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత పై వినూత్నంగా అవగాహన కార్యక్రమం

**వేములపల్లి,మార్చి 3ప్రభాత వార్త**

కుర్రో కుర్రో బెజవాడ కనకదుర్గమ్మ పలుకు సమ్మక్క సారక్క పలుకు శ్రీశైలం మల్లన్న పలుకు కొరివి వీరన్న పలుకు జరిగింది చెప్తాను జరగబోయేది చెప్తాను జరుగుతున్నది చెప్తాను , కుర్రు, కొండ దేవత కుర్రు రామన్న లచ్చుమన్న సల్లంగా సూత్తూరు అంటూ సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోరంట్ల పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ ఈరోజు నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో జరిగే శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా కుర్రో కుర్రో అంటూ కొయ్య దొర వేషధారణలో గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తుపదార్థాలు మాదకద్రవ్యాలు గంజాయి సేవించడం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని యువత వాటికి దూరంగా ఉండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకోవడం జరిగింది నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు భక్తులకు పంచుతూ ఫ్లెక్సీలు మైక్ సెట్ ద్వారా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు రోడ్డు భద్రతపైఅవగాహన కల్పించారుఅదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని కోరుకున్నారు అలాగే మరుగున పడుతున్న జానపద కళలను కూడా కాపాడడం తన వంతు కర్తవ్యం గా భావించారు






## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ చైర్మన్

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



భువనగిరి మండలం నమాజ్ పల్లి గ్రామ పరిధిలోని సుదర్శ న శ్రీ పూర్ణ గిరి లక్ష్మి ్మ నరసింహ స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి స్వామి వారి కల్యాణ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జ్యోషి పవన్ కుమార్, ఆలయ ధర్మకర్తలు సురపంగా పద్మ నరసింహ, పద్ధతి ఉప్పలయ్య, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎల్లంల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**ఆత్మకూరు ఎం మార్చి 2 ప్రభాతవార్త.**



ఆత్మకూర్ ఎం మండలంలో కూరెళ్ల ఉన్నత పాఠశాల లో దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ఉపాధ్యాయులుగా నిర్వహించారు ఉపాధ్యాయుని పోస్టులో విద్యార్థులు పాత్రలు పోషించి ఒక్కరోజు విద్యార్థులకు ఉపాధ్యాయులుగా నిలిచారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను దానయ్య వెంకన్న సైదాచారి సురేందర్ అండమ్మ మచ్చగిరి రామంజమ్మ కృష్ణ రాజయ్య జకీర్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారుల హోలీ సంబరాలు

**పెద్దవూర మార్చి 3 ప్రభాతవార్త**




హోలీ సందర్భంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో చిన్నారులు, పెద్దలు ఒకరికి ఒకరు రంగులు గుప్పుకుంటూ హోలీ సంబరాలను జరుపుకున్నారు. ప్రధాన కూడలి వద్ద యువకులు, చిన్నారులు, పెద్దలు సైతం పాల్గొని హోలీ నిర్వహించుకున్నారు.. హోలీ సందర్భంగా సోమవారం రాత్రి డప్పులతో కాముని ఊరేగిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలి వద్ద ప్రజలు గుంపులు గుంపులుగా ఉంటూ పాటలు పాడుతూ కేకలు వేస్తూ ఆనవాయితీగా వస్తున్న ఆచారాన్ని మరవకుండా కాముని దిష్టి బొమ్మను దగ్ధం చేశారు .

# ఘనంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం

**వేములపల్లి ,మార్చి 03ప్రభాతవార్తనల్గొండ జిల్లా**

వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో గల చారిత్రాక దేవాలయం శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని మంగళవారం వేద పండితులు సూర్యనారాయణ శర్మ, సతీష్ శర్మ, బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 300 మంది దంపతులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాలతోపాటు సమీప మండలాల నుంచి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు



కాదా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, సర్పంచులు, సందీప్, ఎలికట్టి భరత్, ఈవో మృత్యుంజయ శాస్త్రి, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ వార్త



# రెయిన్ డ్యాన్స్ తో ఘనంగా హోలీ వేడుకలు

**మిర్యాలగూడ, మార్చి 3 ప్రభాతవార్త**



హోలీ వసంత ఉత్సవ వేడుకలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్.ఎస్.పి. క్యాంపు శాంతినగర్ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలోమంగళవారం ఏర్పాటు చేసిన హోలీ వేడుకలలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీషనవీన్ కుమార్ దంపతులు, క్లాస్ 1 ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఉప్పల శ్రీనివాస్ సేవితా దంపతుల ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వేడుకలలో గొల్లగోపు సాయిలు యాదవ్, సైదాచారి, కిషోర్, అమృతం సత్యం,పొదిల్ల శ్రీనివాస్, గుండా నాగరాజు, గుర్రంగోవర్ధన్,చల్లా నాగేందర్, విద్యుత్ ఏఈ రవీందర్ రెడ్డి, ఇ. రవి, గోనుగుంట్ల జనార్దన్ దంపతులు, మందడి లక్ష్మమ్మ, చిట్టిప్రోలు సీతారామయ్య, వనపర్తి శ్రీనివాస్, చల్లా నాగేందర్, హరీష్ రావు, చక్క రాజేందర్ 40 వ వార్డు, 41 వ వార్డు కాలనీవాసులు పట్టణంలోని ఇతర ప్రముఖులు హోలీ సంబరాలు జరుపుకొని సరదాగా ఆటపాటలతో రెయిన్ డ్యాన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు

**మిర్యాలగూడ, మార్చి 3. ప్రభాతవార్త:.**









వసంత మాసంలో జరుపుకునే పసందైన రంగుల పండుగ హోలీ ఖేలిని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు గిరిజన సోదరుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు పరస్పరం రంగులు చల్లుకొని అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దీ రావత్ స్కైలాబ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. యోగా క్లబ్ ఆధ్వర్యంలో.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోళికాదేవి దహన సంస్కారాల అనంతరం జరుపుకునే రంగుల పండుగ హోలీని మిర్యాలగూడ యోగా క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నట్టు నిర్వాహకులు పగిడిమర్రి సురేష్, కోలా సైదులు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు సాజ సిద్ధమైన రంగు చల్లుకుంటూ ఆనందంతో హోలీ పండుగను జరుపుకున్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు కంచర్ల వెంకటేశ్వర్లు, సభ్యులు గుడిపాటి కోటయ్య యాదవ్, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, పంతులు, రాజేందర్, చంద్రశేఖర్, బీసీ నాయకులు మహేష్ గౌడ్, నాగభూషణం, శంకర్, వీరనారాయణ, ప్రభాకర్, నాయకులు అంజిరెడ్డి, మిట్టపల్లి శ్రీనివాస్, రాంబాబు, నాగేశ్వరరావు సైదులు తదితరులున్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని పలు మండలాల్లో రంగుల పండుగ హోలీని సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించుకున్నారు. హోలీ పండుగను శాస్త్ర ప్రకారం ఈనెల 4న జరుపుకోవాలని వేద పండితులు చెబుతున్నప్పటికీ చంద్రగ్రహణానికి ముందే వేడుకలు జరుపుకున్నారు. చంద్రగ్రహణం సందర్భంగా పలు దేవాలయాలను మూసివేసి, సంప్రోక్షణ అనంతరం దేవాలయాలను తెరిచారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**మాడుగులపల్లి,మార్చి 3 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో పేదలకు వరం అని ఇసుక భావిగూడెం,గ్రామ సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన తంగేళ్ల సతీష్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక సహాయం కోసం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ముఖ్య మంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగ,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకా రంతో,సీ ఎం నిధి కింద మంజురైన 24 వేల రూపాయల చెక్కును గ్రామ సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంచిగంటి నాగిరెడ్డి. నాయకులు మంచి కంటి జగన్ రెడ్డి, పోతరాజు చంద్రయ్య, సతీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.

# ఇరాన్ అధ్యక్షుడి హత్య కి నిరసన

**మిర్యాలగూడ, మార్చి 3 ప్రభాతవార్త**

ఇరానులో అణు ఆయుధాలు ఉన్నాయనే నెపంతో ఇరాన్ అధ్యక్షుడి హత్య అవివేకం అన్నారు. ప్రజాస్వామ్యవాదులు అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ భీసం రామయ్య యు.టి.ఎఫ్ రిటైర్డ్ నాయకులు సత్యనారాయణ రావు గారు రమణారెడ్డి, డి టి ఎఫ్ నాయకులు బిక్షమయ్య, సామాజిక కార్యకర్త కిరణ్మయి, ఉదయ్ కుమారి అమృతయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా హోలీ సంబురాలు

**మాడుగులపల్లి, ,మార్చి 3ప్రభాత వార్త**



అత్యంత ఉత్సాహంగా, కుల మతాలకు అతీతంగా,చిన్న పెద్ద తేడా లేకుండా,కాముని పున్నమి వేళా,వసంత మాసం లో సీతకాలం చివరి రోజులలో, వసంత రుతువుకు సంకేతంగా,జరుపుకునే వేడుకే హోలీ అని మాడుగుల పల్లి సర్పంచ్ అరూరి నరేష్ అన్నారు.ఈ సందర్భంగా మండల ఎస్ ఐ క్రిష్ణయ్య, ఎంపిడిఓ వంశీదర్, మాడుగులపల్లి ఉప సర్పంచ్ మల్లేపల్లి వెంకన్న లతో కలసి మండల కేంద్రలో పాత్రికేయ మిత్రులు దర్శనం రాంబాబు వల్లపు దాసు రమేష్,చిట్యాల సురేంద్ర,రాజు,తిరుమలేష్, సైదులు, శ్రీను, భరత్, శ్రవణ్ లుఘనంగాజరుపుకున్నారు.

# హోలీ వేడుకలలో వైద్యాధికారులు

**మాడుగులపల్లి,మార్చి 3ప్రభాత వార్త**



సంప్రదాయాలకు చిహ్నంగా,కుల మతాలకు అతీతంగా,చిన్న పెద్ద తేడా లేకుండా,కాముని పున్నమి వేళా,వసంత మాసం లో సీతా కాలం చివరి రోజులలో, వసంత రుతువుకు సంకేతంగా, జరుపుకునే వేడుకే హోలీ అని పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం హోలీ సందర్భంగా, డాక్టర్ విక్రమ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు పాల్గొని ఘనంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు.

# చెడుపై మంచికి జయం భారతీయ సంస్కృతికి సజీవ ప్రతిబింబం హోలీ

## కేరింతల కేలి హోలీ సందడి
## పాలకీడు మండల కేంద్రంలో ఘనంగా హోలీ సంబరాలు

**పాలకీడు మార్చి 03, ప్రభాతవార్త** పాలకీడు మండల కేంద్రంలో హోలీ పండుగ పర్వదినం సందడి వాతావరణంలో జరిగింది. ముఖ్యంగా చిన్నారులు రంగురంగుల కలర్లు చల్లి కేరింతలు కొడుతూ హోలీ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కాలనీలు, వీధుల్లో ఉదయం నుంచే పిల్లల అల్లరి సందడి కనిపించింది. ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటూ, నీటి తుపాకులతో ఆడిపాడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. తల్లిదండ్రుల సమక్షంలో సురక్షితంగా వేడుకలు నిర్వహించారు. ఎటువంటి అపశృతి లేకుండా హోలీ పండుగను చిన్నారులు సంతోషంగా జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ,భారతీయ సంస్కృతిలో పండుగలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కావు. అవి మన ఆత్మను, ఆచారాలను, ఆలోచనలను తీర్చిదిద్దే ఆధ్యాత్మిక పాఠాలుగా నిలుస్తాయి,హోలీ అంటే రంగులు. కానీ ఆ రంగుల వెనుక ప్రకృతి సోయగం దాగి ఉంది. పసుపు పూలు, గులాబీలు, చెర్రీ పుష్పాలు, నీలి ఆకాశం ప్రకృతి ఇచ్చిన ఈ వర్ణాలను మనం పరస్పరం పంచుకోవడం అంటే ప్రకృతితో మన అనుబంధాన్ని పునరుద్ఘాటించడం. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ సహజ వనరులతో తయారైన రంగులనే వినియోగించడం పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్య రక్షణకు దోహదం చేస్తోంది,హోలీకి కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేవు. ఉత్తర భారతదేశంలో ఘనంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించింది. ఇది వైవిధ్యంలోని ఏకత్వాన్ని ప్రతిబింబించే పండుగగా నిలుస్తోంది. నేటి కాలంలో సామాజిక మాధ్యమాల కారణంగా విభేదాలు పెరుగుతున్న



సందర్భంలో, హోలీ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుందిరంగులు కలిసినప్పుడే అందం పెరుగుతుంది; మనుషులు కలిసినప్పుడే దేశం బలపడుతుంది,భారతదేశం వైవిధ్యానికి ప్రతీక. భాషలు, సంప్రదాయాలు, వేషాలు భిన్నమైనా మనం ఒకటే అన్న భావనను బలపరిచే పండుగ హోలీ. ఇది కేవలం రంగుల సంబరం కాదుభక్తి, భ్రాతృత్వం, భవిష్యత్తుపై ఆశ అనే మూడు విలువల సమ్మేళనం,ఈ హోలీ మనకు కేవలం ఆనందాన్నే కాదు, ఆలోచననూ అందించాలి. చెడును దహనం చేసి మంచిని ఆహ్వానిద్దాం. సహజ రంగులతో ప్రకృతిని కాపాడుదాం. విభేదాలను మరిచి హృదయాలను కలుపుదాం. ఎందుకంటే హోలీ అంటే కేవలం రంగుల ఆట కాదు.. మనసుల కలయిక. హోలీ అంటే సంబరం మాత్రమే కాదుసంస్కృతి సజీవత. రంగుల పండుగ మన దేశానికి రంగుల భవిష్యత్తును అందించాలన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ లక్ష్మి సత్యం వార్డు మెంబెర్లు జానీ, వెంకటయ్య, శ్రీను యూత్ సభ్యులు, నాగరాజు, సురేష్, నవీన్, చంటి హనుమంత్, రాములు మహేందర్, వెంకన్న, అన్వేష్,సతీష్, ఉత్తమ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ నివేదిక తప్పుల తడక

## సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు ధ్వజం



**పాలకీడు మార్చి 03, ప్రభాత వార్త** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన విద్యా కమిషన్ నివేదిక తప్పుల తడక గా ఉన్నదని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనంజయ నాయుడు ధ్వజమెత్తారు మంగళవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ జిల్లా కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ..... బడుగు బలహీన వర్గాల పిల్లలను విద్యకు దూరం చేయటంలో భాగంగానే ఇలాంటి సిఫారసులు చేసిందని కార్పొరేట్ కళాశాలకు కొమ్ము కాసే ప్రయత్నంలో భాగంగా విద్యా కమిషన్ ప్రవేశ పరీక్షను రద్దుచేసి ఇంటర్లో విద్యార్థి సాధించిన మార్కుల ఆధారంగా ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కల్పించాలని కోరిందని అలాగే ఫీజు రియంబర్స్మెంట్ రద్దు చేయాలని సూచించడం కూడా సరైనది కాదని ఈ పథకం ఉండడం వల్లనే గ్రామీణ మండల నియోజకవర్గస్థాయిలో నివాసం ఉంటున్న విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించగలుగుతున్నారని మరియు ఉపాధ్యాయులకు చెల్లిస్తున్న జీతాలు చాలా అధికంగా ఉన్నాయని కొత్తగా చేపట్టే నియామకాలు ఎంపిక అయ్యే వారిని తక్కువ జీతంతో కాంట్రాక్టు పద్ధతిన నియమించాలన్న సిఫార్సులను అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి,ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు ప్రీ ప్రైమరీ విద్యను పాఠశాలలకు తరలిస్తే రాష్ట్రాల్లోని 35 వేల అంగన్వాడి కేంద్రాల పరిస్థితి ఏమిటని వాటిని మూసివేస్తారా అని ఇది కేవలం ప్రభుత్వ ఖర్చు తగ్గించేందుకు చేస్తున్న కుట్ర అని దీనివల్ల అంగన్వాడి వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతుందని విద్యావేత్త అయిన ఆకునూరి మురళి ఇలాంటి సిఫార్సులు చేయడం వెనక ఎవరున్నారు అని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వం ఈ నివేదికను పెండింగ్ లో ఉంచాలని అన్ని విద్యార్థి ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు మరియు అన్నియూనియన్లతో సంప్రదింపులు జరిపి వారి సూచనల మేరకు నివేదికను రూపొందించాలని ఆయన కోరారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా రంగుల పండుగ

**నేరేడుచర్ల మార్చి 3 ప్రభాతవార్త**

నేరేడుచర్ల పట్టణము మండలంలో మంగళవారం రంగుల పండుగ హోలీ ని అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు, చిన్నా పెద్ద వయసు తారతమ్యం లేకుండా ఒకరి పైన ఒకరు సంప్రదాయ సిద్ధంగా రంగులు చదువుకున్నారు, యువతీ యువకులు పరిసర ప్రాంత గృహాలకు వెళ్లి వీధులలో తిరుగుతూ స్నేహితులకు రంగులు చల్లారు, స్థానిక అంజలి స్కూల్ లో సిబ్బంది హోలీ వేడుకలను జరుపుకొని రంగులు పూసు కున్నారు, వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో రాచకొండ సీతారామనసయ్య టౌన్ హాలులో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, వాసవి క్లబ్ అధ్యక్షుడు నీల రామ్మూర్తి, వనితా క్లబ్ అధ్యక్షురాలు చారగుండ్ల మల్లిక, వాసవిజిల్లా మాజి అధికారులు రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు ,కందిబండ వాసంతి, కొత్త లక్ష్మణ్.హ, వీరవిల్లి శ్రీలత, మాజీ అధ్యక్షులు గోళ్ళ సుధాకర్ ,ఊటుకూరి నటరాజు ,మురారిశెట్టి రమేష్ ,గజవెల్లి సుజన్, గరిణె జ్యోతి వాసవి క్లబ్ కార్యదర్శిచెరుకు రాము, కోశాధికారి చారగుండ్ల వెంకటేశ్వర్లు, వనిత క్లబ్ ట్రెజరర్ జగిని శ్రీవాని, క్లబ్ సభ్యులు భోనగిరి అంజయ్య, ఉప్పల పుల్లయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, చిత్తనూరి సత్యనారాయణ,పోలిశెట్టి వినయ్ కుమార్ ,నీల శ్రీనివాస్ ,పోలిశెట్టి అశోక్ ,రాచకొండ శేఖర్, గుండా సత్యనారాయణ, జూలూరు అశోక్, తాళ్లూరు శ్రీనివాస్ ,గజ్జల కోటేశ్వరరావు, వీరవెల్లి కోటేశ్వరరావు, పోలా నరేష్ కుమార్, కందిబండ హరిప్రసాద్ ,కందిబండ బ్రహ్మం ,చందా కిషన్ ,పాల్వాయి గోపాలకృష్ణ,చందా ఆంజనేయులు, వంకాయల శ్రీనివాస్ ,గుంటూరు శ్రీనివాస్, అనంతుల సత్యనారాయణ, వీరవెల్లి వెంకటేశ్వర్లు ,వీరవెల్లి శ్రీనివాస్ ,చక్క లక్ష్మణ్ ,కామేశ్వరరావు ,గజ్జల లక్ష్మణ్ ,నోముల రామారావు ,ఈగ శ్రీనివాస్ ,జగన్ శ్రీనివాస్ ,బొడ్డు నాగేశ్వరరావు, మహిళలు భువనగిరి కళావతి ,నీల కళ్యాణి ,రాచకొండ శోభ,రాచకొండ సరిత,చందా స్వప్న పారేపల్లి నాగమణి, జగిని నర్సకుమారి వంకాయల విజయ,చందా మాధవి. నోముల మాధవి,జగని శ్రీలత తదితరులు పాల్గొన్నారు








# పి. ఆర్.టి.యు ఆధ్వర్యంలో అప్పిరెడ్డికి ఘన సన్మానం

**నేరేడుచర్ల మార్చి 3 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాలిటీకి మూడవ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన దొండపాటి అప్పిరెడ్డి దంపతులను మంగళవారం పిఆర్.టి.యు ఆధ్వర్యంలో పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి , రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి నేరేడుచర్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు బట్టు మధు జిల్లా గౌరవ అధ్యక్షుడు కొణతం వెంకట్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్ మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సత్యనారాయణ కే ప్రసాద్ జిల్లా కార్యదర్శి పి శ్రీధర్ మండల అసోసియేట్ అధ్యక్షులు ఎం వెంకట్ రెడ్డి మండల కార్యదర్శి డి నాగయ్య మండల మహిళా ఉపాధ్యక్షురాలు బి విజయ మండల మహిళా కార్యదర్శి ఎన్ నాగవాణి మండల నాయకులు పి రవి ఆర్ గోపా నాయక్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హోలీ వేడుకలు

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 3, ప్రభాతవార్త:**



హుజూర్ నగర్ పట్టణంలో హోలీ పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వ హించారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఒకరి మీద ఒకరు రంగులను చల్లు కొని సంతోషంగా ఆడుతూ పాడుతూ శుభాకాంక్షలు తెలు పుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరా వు హోలీ సందర్భంగా పారి శుధ్య కార్మికులతో కలిసి హోలీ వేడుకలు జరిపారు ఐదో వార్డు లో ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ స్థానికులతో హోలీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడి యా జర్నలిస్టులు హోలీ సంద ర్భంగా స్థానిక నాయకులను అధికారులను కలిసి రంగులు పూసి హోలీ పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మం లో ఎస్సై బండి మోహన్ బాబు, నూకల నరేందర్ రెడ్డి, కోల నాగేశ్వరరావు ధూళిపాల శ్రీనివాస్, ఉష శ్రీ, రాజా రమేష్, దేవిశెట్టి రామ్మూర్తి, మధు, నక్క నరేష్ గౌడ్ పిల్లల మర్రి శ్రీనివాస్, సోమగాని రాంప్రసాద్, పండ్ల నాగరాజు, తేజస్, ఆత్కూరి వెంకటేష్ తదితరులు పాల్గొ న్నారు

## రాజపేటలో ఘనంగా హోలీ వేడుకలు..



**రాజాపేట, మార్చి 3 ప్రభాతవా**

హోలీ పండుగ వేడుకలు రాజాపేట మండలంలో ఘనంగా జరిగాయి. అన్ని గ్రామాలలో సంబరాలు జరుపుకున్నారు. రాజపేట మండల కేంద్రంలో సర్పంచి కోయ మధు ఆధ్వర్యంలో హోలీ సంబరాలు సంతోషంగా జరుపుకున్నారు. వయోభేదం లేకుండా చిన్నపిల్లలు, పెద్దలు యువకులు అన్ని కులాలకు చెందినవారు మతాలకు చెందినవారు ఉద్యోగులు వర్తకులు వ్యాపారస్తులు రాజకీయ నాయకులు అన్ని పార్టీల వారు జర్నలిస్టులు పోలీసులు ప్రతి ఒక్కరూ హోలి వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు చెప్పారు. ఎస్సై లింగారెడ్డి, ఎస్సై మైసయ్య ఇతర పోలీసు బృందానికి రంగులు తల్లి హోలీ శుభాకాంక్షలు చెప్పారు. అంతేకాకుండా పోలీసులు అందరూ హోలీ సంబరాలు పాల్గొని ఉత్సాహంగా గడిపారు. ప్రజలతో మమేకమై రంగులు చల్లారు. డప్పు వాద్యాలతో నృత్యాలు చేస్తూ బాణాసంచా కాల్చారు. గ్రామంలో ప్రధాన వీధులలో ఊరేగింపుగా వెళుతూ హోలీ శుభాకాంక్షలు చెప్పారు. జాతిపిత మహాత్మా గాంధీ కూడలి వద్ద ప్రత్యేక నృత్యాలు చేశారు.



## రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది.



**ఆలేరు ,మార్చి 3, ప్రభాతవార్త :**

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు . మంగళవారం ఆలేరు మండలం శారజీపేట గొలనుకొండ ప్రాంతాల్లోని కాలువను పరిశీలించారు. అశ్వరావు పల్లి నుండి వచ్చే కాలువల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు గ్రామాల చెరువులు నిండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి సౌకర్యాల అభివృద్ధి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందన్నారు. రెండు మూడు చోట్ల కాలువలు మరమ్మతులు చేయడం ద్వారా నీటి ప్రవాహం సక్రమంగా జరుగుతుందని అన్నారు వెంటనే మరమ్మత్తులు చేపట్టి కాల్వలను పునరుద్ధరించాలన్నారు . ఇలా చేయడంతో శారజీపేట గొలనుకొండ గ్రామాల చెరువులు నుండి రైతులకు సాగునీరు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పం చ్ ఫోరం అధ్యక్షులు కాంతి మధు, గొలనుకొండ గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కాంతి నాగరాజు,మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, భీమగాని హరిబాబు, మధు, పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ సంబరాలు

**తుర్కపల్లి ,మార్చి 3 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగను ఎ.ˇ ు నˇ ం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నలు, పెద్దలు వయోభేదం లేకుండా రంగులను చల్లుకొని సంబరాలను నిర్వహించుకున్నారు. ఒకరికొకరు హోలీ పండుగ తెలియజేశారు హోలీ సంబరాల్లోసర్పంచ్ సోమల వెంకటేశం, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు



## హోలీ పండుగ ఐక్యతకు ప్రతీక..



**ఆలేరు, మార్చి 3,ప్రభాతవార్త :**

హోలీ పండుగ స్నేహభావం ,ఐక్యత కు ప్రతీక నిలుస్తుందని 5 వ వార్డు కౌన్సిలర్ పాశికంటి సంపత్ అన్నారు. హోలీ సంబురాలు వేడుకలు





పురస్కరించుకొని, మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని క్రాంతి నగర్ యువత అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆనందోత్సాహాల మధ్య హోలీ పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ యువతకు శుభాకాంక్షలు తెలిపారు. రంగులతో ఒకరిపై ఒకరు చల్లి, నృత్యాలు చేస్తూ యువత ఉత్సాహంగా సందడి చేశారు. యూత్ అసోసియేషన్ సభ్యులందరూ సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి శివకుమార్, కుందన చందు, చింతకింది రవి, బడి సతీష్, సామల వినీత్ పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పద్మబ్రహ్మనుల హోళి పౌర్ణమి హోమం



**రాజాపేట, మార్చి 3 ప్రభాతవార్త**

పాల్గుణ మాసం పౌర్ణమి సందర్భంగా హోమం మండలంలోని కాల్వపల్లి లో మంగళవారం నిర్వహించారు. పద్మబ్రహ్మనులు చెడిదీపు కృష్ణ, పెంట సత్యనారాయణ, రేగొండ పాండురంగం, సాంబారపు కృష్ణ, బిల్ల లాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కాల్వపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో పద్మ బ్రాహ్మనులు ఆలయ అర్చకులు పెంట సత్యనారాయణ ఆధ్వర్యంలో మహాగణపతి సహిత గాయత్రి మార్కండేయ హవన కార్యక్రమం, కలశ ఆరాధన శ్రీ మహాగణపతి పూజ, ఆంజనేయ స్వామి వారికి షోడశ ఉపచార అష్టోత్తర శత నాలతో పూజ, మృత్యుంజయ, లక్ష్మి నృసింహ, రుద్ర, ఆంజనేయ గాయత్రి మంత్రములతో హోమకార్యక్రమం నిర్వహించారు.

## సమర్థవంత నిర్వహణ కోసం సపరిపాలన దోహదం

**రాజాపేట మార్చి 3 ప్రభాతవార్త**

ˇఎస్ఎస్ఎన్ఎం, రఘునాథపురంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు వివిధ శాఖల , అధికారులు పాఠశాలకు విచ్చేసి పాఠశాల నిర్వహణ విధానాలు, పోస్టు పనిభారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది పాఠశాల నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మనోజ్‌కుమార్ మాట్లాడుతూ, ఒక వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడానికి స్వయం పరిపాలన దినోత్సవం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందడంతో పాటు బాధ్యతాయుతంగా పనిచేసే అవకాశాలు కలుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా కే. సాధప, విద్యా మంత్రిగా ఎం.అజయ్, ఎంపీగా బీ. సాయితేజ, ఎమ్మెల్యేగా టీ. అశ్విత, కలెక్టర్‌గా బీ. స్రవంతి, డీఈఓగా బీ. నవ్య, సర్పంచ్‌గా కే. తేజ పాల్గొన్నారు




## 144 సెక్షన్ ను తలపిస్తున్న యాదాద్రి దేవస్థానం





**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం సంపూర్ణ చంద్రగ్రహణం పురస్కరించుకొని ఆలయాన్ని ఆలయ అర్చకులు మూసి వేశారు. దీంతో గర్భా లయం ఆలయ పరిసరాలు విష్ణు పుష్కరణ క్యూలైన్లు తదితర దేవాలయ ప్రాంతాలన్నీ భక్తులు లేకుండా వేలవేల బోయాయి భక్తులు రాని కారణంగా ఆలయ పరిసరాలన్నీ నిర్మానుష్యంగా మారిపోయాయి. భక్తులతో నిరంతరం సందడిగా ఉండే యాదాద్రి కొండ భక్తులు లేకుండా ఆలయ పరిసరా లన్నీ బోసిపోయాయి. ఆరాధనలు పూజలు వ్రతాలు లేకుండా స్వామివారి దేవస్థానం నిర్మానుష్యంగా మారిపోయింది.దుకాణ సముదాయాలను మూసివేశారు. అన్నదాన సత్రం, లడ్డు పులిహోర ప్రసాదాల తయారీ విభాగాలు మూసివేయబడ్డాయి. నిరంత రం భక్తుల స్నానాలతో కిట కిటలాడే విష్ణు పుష్కరుని భక్తులు లేక నిర్మానుష్యంగా మారింది. తలనీలాల కళ్యాణ కట్ట లో భక్తులు లేక బోసిపో యింది.నిరంతరం భక్తులతో కళకళలాడే సత్యనారాయణ స్వామి వ్రత మండపం లో భక్తులు లేక వ్రతాలు లేక బోసిపోయింది. తులసి కాటేజీ లోని వసతి గదులన్నీ ఖాళీగా మారాయి. మొత్తానికి సంపూర్ణ చంద్రగ్రహణం యాద గిరిగుట్ట దేవస్థానం ఆదాయం మీద దెబ్బ పడినట్లు అయింది.

## యాదాద్రి ఆలయాన్ని మూసివేసిన అర్చకులు



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహ స్వామి దేవస్థానంలో మంగళవారం కేతు గ్రస్తా సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదాద్రి ఆలయమే కాక పాత గుట్ట ఆలయ ద్వారాలను సైతం ఆలయ అర్చకులు మూసివేశారు. ఉదయం 3 గంటల నుండి ఆలయ నిత్య కైంకర్యాలను చేపట్టిన ఆలయ అర్చకులు సుప్రభాతం బాల భోగం ఆరాధన తదితర కార్యక్రమాలను పూర్తి చేసుకొని ఉదయం ఏడు గంటలకు చంద్రగ్రహణం సంద ర్భంగా ఆలయాన్ని మూసివేసామని ఆలయ అర్చకులు తెలిపారు. తిరిగి బుధవారం ఉదయం ఆలయాన్ని గర్భాలయము ఆలయ పరిస రాలన్నీ సంప్రోక్షణ కార్యక్రమాలను చేపట్టి తిరిగి నిత్య కైంకర్యాలను చేపట్టి పాత గుట్ట యాదగిరిగుట్ట రెండు ఆలయాల ద్వారాలను తెరుస్తామని ఆలయ అర్చకులు,అధికారులు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరు వెంకటాచార్యులు సురేంద్ర ఆచార్యులు ఆలయ అధికారులు దోర్బల భాస్కర శర్మ, ఏఈఓ రఘు , పాల్గొన్నారు



## గ్రామీణ ప్రాంత వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**తుంగతుర్తి . మార్చి 3. ప్రభాత వా**గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్.ఎం.పి ,పి.ఎం.పి ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టి .పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం హైదరాబాదులో సూర్యాపేట ,తుంగతుర్తి నియోజకవర్గాల ఆర్ఎంపీ , పి ఎంపీలు టి పి సి సి అధికార ప్రతినిధి అన్నేపర్తి జ్ఞాన సుందర్ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి గ్రామీణ వైద్యుల న్యాయమైన సమస్యల పరిష్కారం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టి పి సి సి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జీవో నెంబర్ 1274 విడుదల చేసి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చుటకు నిర్ణయించారని, 104,108 అంబులెన్స్ లో ప్రాక్టికల్స్ పూర్తి చేయించి శిక్ష



పూర్తి అయిన వారికి పరీక్షలు నిర్వహించి కమ్యూనిటీ పారామెడికల్ సర్టిఫికెట్స్ ఇస్తామన్నారు .కానీ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో శిక్షణ ఆగిపోయిందనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం చేస్తామని ఎన్నికల మానిఫెస్టోలో పెట్టారని అన్నారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్య సంఘం నాయకులు జేరిపోతుల లక్ష్మణ్ గౌడ్, డాంగే ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సహజ రంగులతో హోలీ వేడుకలు

**సూర్యాపేట, మార్చి 3 (ప్రభాత వార్త)**





:సహజ, పర్యావరణ హిత రంగులతో హోలీ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.మంగళవారం హోలీ సందర్భంగా జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలు కులమతాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో హోలీ జరుపుకోవడం





శుభపరిణామమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సహజ రంగులతో వేడుకలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే పట్టణం లోని48వ వార్డులో కౌన్సిలర్ వెలుగు వెంకన్న, 16వ వార్డులో డా. రామమూర్తి యాదవ్, 15వ వార్డులో పిల్లల భవాని రమేష్ నాయుడు తమ తమ వార్డు ప్రజలతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, న్యాయవాది జి. శశిధర్, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్, ప్రధాన కార్యదర్శి తోట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి ఉద్యోగ సంక్షేమ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**మిర్యాలగూడ, మార్చి 3 ప్రభాతవార్త**

ఎస్సి ఉద్యోగ సంక్షేమ సంఘం క్యాలెండర్, డైరీని మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ తో కలిసి ఎస్సి ఉద్యోగసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సి ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం పని చేస్తుంది అన్నారు. ఉద్యోగుల హక్కుల సాధనకు తమ వంతు కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సామజిక వేత్త డాక్టర్ రాజు, మాల మహానాడు జాతీయ



అధ్యక్షులు తాళ్లపల్లి రవి, డాక్టర్ ముప్వ రామారావు, దివల్పూర్ సర్పంచ్ బెజ్జం సాయి, చిలుకూరు బాలు, బొప్పని నగేష్, పరుశరాములు, కోడిరెక్క శైలజ, గాజుల పున్నమ్మ, చిలుకూరు అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏ ఎస్ ఐ రాములు జన్మదిన వేడుకలు

**జాజిరెడ్డిగూడెం మార్చి 03 (ప్రభాత వార్త)**

:అర్వపల్లి ఏఎస్ఐ మేకల రాములు జన్మదిన వేడుకలను కాలనీవాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. రాములు ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం ప్రజాసేవలో మరింత ఉన్నతస్థాయిలో కొనసాగాలని స్థానికులు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పులిచర్ల ప్రభు యాదవ్, తాడూరి యాదగిరి, రాయవరపు గోపి, పులిచర్ల అఖిల్ యాదవ్, మహిళ కానిస్టేబుల్ రమణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హోలీ సంబరాలు



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 3:**

అనుముల మండలంలోని గ్రామాల్లో, హాలియా మున్సిపాలిటీలో హోలీ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కుల మతాలకతీతంగా, పార్టీలకతీతంగా హోలీ వేడుకలను యువకులు, చిన్నారులు, పెద్దలు రంగులు చల్లుకుంటూ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌనీ రాజా రమేష్ యాదవ్, చిట్టిపోలు యాదగిరి, మోహన్ రావు, కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి, నకిరేకల్ సైదులు, కరుణాసాగర్, రంజిత్, యేసు రాజు, చెన్ను వెంకట్ రెడ్డి చింతల వెంకటేశ్వర్లు పెనుకొండ సుబ్బారావు జర్నలిస్టులు, ముఖ్య నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు..

**నూతనకల్.. మార్చ్ 03 ప్రభాతవార్త..**



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో హోలీ పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.యువతి యువకులు,మహిళలు, చిన్నారులు,చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ జరుపుకున్న హోలీ సంబరాలు అంబరాన్నంటాయి.ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాల నడుమ గడిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**మోతె, మార్చి 3 ప్రభాత వార్త.**

మండలంలోని ఉర్లుగొండ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దారింగుల వెంకన్న గుడిసె దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో నష్టపోయిన కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు తక్షణ ఆర్థిక సహాయంగా రూ.3,116 అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి మరింత సహాయం అందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, ఖమ్మంపాటి ఘటేశ్వర్లు, లక్షీ ్మనారాయణ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 4 నుంచి ప్రత్యేక వైద్య శిబిరాలు.

**సూర్యాపేట, మార్చి 3 (ప్రభాత వార్త)**



: జిల్లాలో మార్చి 4 నుంచి 31వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక వైద్య నిపుణుల పర్యవేక్షణలో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. పెండెం వెంకట రమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ శిబిరాల్లో గైనకాలజిస్టులు, పిల్లల వైద్య నిపుణులు, జనరల్ ఫిజిషియన్లు, ఆర్థోపెడిక్ నిపుణులు, కంటి వైద్యులు, పంటి వైద్యులు పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వ హించనున్నారు. మహిళలు, వయోవృద ్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, కంటి చూపు సమస్యలు ఉన్నవారు, పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్న వారు తమకు సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు, పరీక్షా సదుపాయాలు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. అవసరమైతే తదుపరి స్థాయి వైద్యానికి రిఫర్ చేసే ఏర్పాట్లు కూడా చేస్తామని చెప్పారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా సిబ్బంది తమ పరిధిలో చికిత్స అవసరమైన వారిని గుర్తించి శిబిరాలకు రప్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు సహకరించి ఈ శిబిరాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గృహ నిర్మాణం శాఖ 99 రోజుల కార్యాచరణ

### స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సహాయం

**భీమదేవరపల్లి /ఎల్కతుర్తి మార్చి 3 (ప్రభాతవార్త)**

ఇల్లు లేని లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ పథకం ద్వారా 50 వేల కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఉగాది వరకు గృహప్రవేశాలు చేయాలని 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎంపీడీవో విజయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని 20 గ్రామ పంచాయితీలలో ఇల్లు లేని వారిని గుర్తించి స్వయం సహాయక సంఘాలలో రుణము మంజూరి చేయించి లబ్ధిదారులకు ఇల్లు నిర్మించాలని కోరారు.గతంలో మంజూరి అయిన ఇళ్ల నిర్మాణం పూర్తికాక స్లాబ్ వేయకుండా రేకులు వేసుకున్న ఇళ్లకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, ప్రజాప్రతినిధులను,డెమో ఇళ్లకు పంపించి నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ కొరకు పాటుపడే విధంగా తక్కువ ధరలతో నిర్మించిన ఇళ్లను చూపించడానికి పంపించడం జరుగుతుందని అన్నారు. యూనిట్లను నాణ్యత పరిమాణం సరైన ధరల ప్రోత్సహించడం కోసం స్వయం సహాయక సభ్యులను గుర్తించి ఇటుక, సెంట్రింగ్,షిఆర్ వాల్ యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇళ్ల నిర్మాణ సామాగ్రి ఇసుక,ఇటుక, సలాక,సిమెంట్,మరియు మేస్త్రీల ధరల నియంత్రణ కొరకు ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## గిరిజన భవన్లో హోలీ సంబరాలు

**మార్చి 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**





హనుమకొండ జిల్లా గిరిజన భవన్ లో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీ.ఎన్. నాయక్ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరితంగా హోలీ సంబరాలు జరిగాయి. గిరిజన ముఖ్య నాయకులు హోలీ సంబరాలు కలర్ ఫుల్ గా విజయవంతంగా ఆటపాటలతో నిర్వహించడం జరిగింది. వసంతకాల ఆరంభాన్ని, చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచించే ఈ రంగుల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త రంగులు నింపాలని కోరుకుంటూ.హోలీ అనేది ఐక్యత, ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని వి.ఎన్. నాయక్ అన్నారు. అందరూ కలిసికట్టుగా ఆనందంతో పండుగను జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ ప్రేమ, దయ, కరుణ విలువలను పెంపొందిస్తూ సమాజాన్ని మరింత సామరస్యపూర్వకంగా మార్చాలని అని అన్నారు.ఇతరులకు లేదా పర్యావరణానికి హాని కలిగించే చర్యలను పూర్తిగా నివారించాలని, సురక్షి తంగా మరియు బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకున్నామని బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. ఎన్. నాయక్ అన్నారు. అందర్నీ దృష్టిలో పెట్టుకొని కలర్, కలర్ఫుల్ హోలీ పండుగ బంజారా సోదరీ సోదరులతో విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది . సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వి. ఎన్. నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.యన్. నాయక్ తో పాటు అక్షర సవాల్ సీఈవో బాలాజీ నాయక్, వాంకుడోత్ వీరన్న నాయక్, మాజీ జడ్పిటిసి వీరమ్మ, ఓ పి సింగ్, అర్పిత, లక్ష్మణ్ నాయక్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, మూడు రమేష్, సీనియర్ జర్నలిస్ట్ భూక్య శ్రావణ్ కుమార్, రామచంద్రనాయక్, బద్రు నాయక్, యాకోబ్ నాయక్, వీరు నాయక్, అర్చన, సోని, అనసూయ, బాబాయి, విజయ, సారయ్య నాయక్, బాలు, హేమ నాయక్ మొదలైన ముఖ్య నాయకులు ఈ హోలీ

# ఎడమ కాలువలో పడి ఇద్దరు యువకుల గల్లంతు

**హాలియా ప్రభాతవార్త మార్చి 3**

హోలీ పండుగ వేళ విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే హాలియా పోలీసుల కథనం ప్రకారం పెద్దవూర మండలం సిరసనగండ్ల గ్రామానికి చెందిన కన్నెకుంట్ల బబ్లు చారి (17)నిడమనూరు మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన ఆలేటి కార్తీక్ (14) లతోపాటు నిడమనూరు మండలం శాకాపురం గ్రామానికి చెందిన పోలేపల్లి నాని తదితర యువకులు హోలీ పండుగను పూర్తి చేసుకున్న అనంతరం మంగళవారం సాయంత్రం సాగర్ ఎడమ కాలువ హాలియా అక్విడెక్టు వద్దకు వెళ్లి తమ వెంట తెచ్చుకున్న బిర్యాని తిన్నారు. అనంతరం చేతులు కడుక్కునేందుకు కార్తీక్ అనే యువకుడు కాలువలోకి దిగి కడుక్కుంటూ ఉండగా కాలుజారి కాలువలోకి పడిపోయాడు. దీంతో కార్తీక్ ను కాపాడే క్రమంలో బబ్లు చారి కాలువలోకి దిగి రక్షి ంచే ప్రయత్నంలో తాను కూడా నీటిలో మునిగిపోయారు. దీంతో భయపడిన పోలేపల్లి నాని ఇట్టి విషయమై గల్లంతయిన యువకుల బంధువులకు సమాచారం అందించాడు. వెంటనే యువకులను రక్షి ంచేందుకు హాలియా పోలీసులు గజ ఈత గాళ్లను రంగంలోకి దింపినప్పటికీ గల్లంతయిన యువకుల ఆచూకీ దొరకలేదు. ఉదయం నుండి సాయంత్రం వరకు కలిసి తిరిగిన సంతోషాలు ఆవిరి కావడంతో గల్లంతయిన యువకుల బంధువులు రోదిస్తున్నారు. కాగా గల్లంతయిన బబ్లు చారి బైక్ రిపేర్ సెంటర్లో పనిచేస్తుండగా కార్తీక్ 9వ తరగతి చదువుతున్నట్లుగా పోలీసులు తెలిపారు. యువకుల కోసం హాలియా సీఐ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు.

# జీ ఏ ఎస్ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ

**ధర్మసాగర్ 3( ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన జి ఏ ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగారపు అజయ్ ఆదాం ఆధ్వర్యంలో మంగళవారం రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే గంగారపు ఆదామ్ శాంతమ్మ ఫౌండేషన్ ( జి ఎ ఎస్ ఎఫ్ )ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగారపు అజయ్ తండ్రి గంగారపు ఆదాం మరణించిన ఆరు నెలలు అవుతున్న సందర్భంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన స్మారకార్థం మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పటల్లోని పేషెంట్లకు ఉచితంగా పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మసాగర్ గ్రామానికి చెందిన పోలమారి బాబు ఎంజీఎం లోని ఈ ఎన్ టి వార్డులో అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న సందర్భంలో అతడికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ పొలుమారి గోపాల్ పోలుమారి ప్రవీణ్ పోలుమారి మధు తదితరులు పాల్గొన్నారు.


# గృహ నిర్మాణం శాఖ 99 రోజుల కార్యాచరణ

### స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సహాయం

**భీమదేవరపల్లి /ఎల్కతుర్తి మార్చి 3 (ప్రభాతవార్త)**

ఇల్లు లేని లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ పథకం ద్వారా 50 వేల కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఉగాది వరకు గృహప్రవేశాలు చేయాలని 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎంపీడీవో విజయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని 20 గ్రామ పంచాయితీలలో ఇల్లు లేని వారిని గుర్తించి స్వయం సహాయక సంఘాలలో రుణము మంజూరి చేయించి లబ్ధిదారులకు ఇల్లు నిర్మించాలని కోరారు.గతంలో మంజూరి అయిన ఇళ్ల నిర్మాణం పూర్తికాక స్లాబ్ వేయకుండా రేకులు వేసుకున్న ఇళ్లకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, ప్రజాప్రతినిధులను,డెమో ఇళ్లకు పంపించి నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ కొరకు పాటుపడే విధంగా తక్కువ ధరలతో నిర్మించిన ఇళ్లను చూపించడానికి పంపించడం జరుగుతుందని అన్నారు. యూనిట్లను నాణ్యత పరిమాణం సరైన ధరల ప్రోత్సహించడం కోసం స్వయం సహాయక సభ్యులను గుర్తించి ఇటుక, సెంట్రింగ్,షిఆర్ వాల్ యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇళ్ల నిర్మాణ సామాగ్రి ఇసుక,ఇటుక, సలాక,సిమెంట్,మరియు మేస్త్రీల ధరల నియంత్రణ కొరకు ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.


# ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలు

**మార్చి 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. పిల్లలు, పెద్దలు ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలను జరుపుకున్నారు. హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతి యువకులు, విద్యార్థులు హోలీ వేడుకల్లో పాల్గొని ఆనంద ఉత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. గ్రామాలు, పట్టణాలలో వీధుల్లో రంగులు చల్లుకుంటూ కేరింతలు వేస్తూ హోలీ వేడుకలను చేసుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా చేసుకున్న సంబరాలు అంబరాన్ని అంటాయి. హోలీని రంగుల పండుగ అని అంటారు.. హోలిక ఈ మంటలలో దహనం అవుతుంది. విష్ణువు కు పరమ భక్తుడైన ప్రహల్లాదుడు అతని అపార భక్తులతో ఎలాంటి గాయాలు కాకుండా తప్పించుకుంటాడు.ı. వసంత కాలంలో ఈ పండుగ వస్తుంది. హిరణ్య కశ్యపుడు తన కుమారుడైన ప్రహల్లాదుడుని చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ప్రహ్లాదుడు విష్ణువు భక్తుడు కావడంతో ఎలాంటి హాని జరగలేదు. హిరణ్య కశ్యపుడు సోదరి అయిన హోలిక ఒడిలో చితిలో కూర్చోవాలని ప్రహ్లాదుడిని ఆజ్ఞాపించాడు. మంటల నుండి రక్షి ంచే శాలువాను ఆమె ధరించడంతో ఎలాంటి హాని జరగలేదు. ప్రహ్లాదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి తనను రక్షి ంచమని విష్ణువును వేడుకుంటాడు. మంటలు ప్రారంభం కాగానే అందరూ చూస్తుండగానే హోలిక శాలువా ఎగిరిపోవడంతో ఆమె దహనం అవుతుంది. సదరు శాలువా ప్రహల్లాదుడికి కప్పడంతో ఎలాంటి హాని జరగలేదు. హోళిక మంటల్లో కాలిపోవడంతో హోలీ పండుగ జరుపుకుంటారు. హోలీ సందర్భంగా ప్రజలు పండుగ ప్రాధాన్యతను తెలుసుకున్నారు. . ఇది ఇలా ఉండగా సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకున్న పండుగ హోలీ. స్నేహం, ఆత్మీయతకు చిహ్నాం హోలీ పండుగ. ఈ వేడుక బృందావనం, అయోధ్య, కాశి తదితర పుణ్యక్షేత్రాలు వైభవంగా చేసుకుంటారు. లక్షీ ్మనారాయణ పూజకు, శివారాధనకు, దేవి అర్చనకు కూడా పాల్గొన్న పూర్ణిమ ముఖ్యమైందని శాస్త్రం చెప్తుంది. పుణ్య నది స్థానం, దానాలు చేయటం మంచిది అంటారు. ప్రభుత్వము సెలవు దినంగా ప్రకటించటంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా హోలీ సంబరాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారు. పోలీస్ శాఖ అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో, పట్టణాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షి ంచారు.



# సెర్ప్ సిబ్బంది దీనగాథ

## ఐకేపీ ఉద్యోగులకు చాలీచాలని వేతనాలు

## ఆందోళనలో కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు





**మొగుళ్లపల్లి, మార్చి 03 , ప్రభాత వార్త:** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లను ప్రభుత్వం గుర్తించకపోవడంతో పాటు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతు న్నారు. ప్రభుత్వం తమను గుర్తించడం లేదని వాపో తున్నారు. మహిళ సంఘాలను బలోపేతం చేయ డంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిం చేందుకు మండల కేంద్రాల్లో సెర్ప్ కార్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో ఏపీఎం, సీసీలతో సహ అకౌంటెంట్తో పాటు కంప్యూ టర్ ఆపరేటర్లను నియమించింది. ఇందులో పనిచే సే ఏపీఎం, సీసీలతో పాటు సీఏలను గుర్తించిన ప్రభుత్వం అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లను విస్మరించడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. చాలీచాలనీ వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోతున్నారు. జిల్లాలో మొత్తం 8067 మహిళ సంఘాలు ఉన్నాయి. మహిళ సాధికారత గ్రామీణ స్థాయిలో పేదరిక నిర్మూలన పలు ముఖ్యమైన పథకాలను ఆర్థిక పరంగా రికార్డు లను జాగ్రత్తగా నిర్వహిస్తున్నారు. పుస్తక నిర్వహణ, ఆడిటింగ్ ఎప్పటికప్పుడు వాటికి సంబంధించి అన్ని రకాల కంప్యూటర్ ఆధారిత రిపోర్టులు, లబ్ధిదారుల వివరాలు జీవనోపాధికోసమిచ్చే జీవ నోపాదుల వివరాలతో పాటు 21 రకాల సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో పొందుపరుస్తున్నారు. వీటి వివరాలను కూడా జిల్లాస్థాయి (డీఆర్డీఏ)కి అందిస్తారు. మండలానికి ఇద్దరు చొప్పున జిల్లా వ్యాప్తంగా కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు కలిపి 19 మంది పనిచేస్తున్నారు. నెలకు రూ.11,500 వేతనం పొందుతున్నారు. 16 సంవత్సరాలుగా పని చేస్తున్న ప్రభుత్వం వీరిని గుర్తించకపోవడం గమనార్హం.

**వేతనాలు పెంచాలి..** మహిళల రుణాలు, స్త్రీనిధి చెల్లింపులు, ధాన్యం కొనుగోలు వివరాలు ఇలా ప్రతిది కంప్యూటర్ లో నమోదు చేస్తాం. మేము లేనిదే గ్రామీణ పేదరిక నిర్మూలన వ్యవస్థ నడవడం కష్టం. ఇంత కష్టపడుతున్న మాకు వేతనాలు సరిగా ఇవ్వడం లేదు. ఇప్ప టికైనా ప్రభుత్వం మాకు వేతనాలు పెంచాలి.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**చిట్యాల, మార్చి 3 ప్రభాతవార్త:**



మండలంలోని నవాబుపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కసిరెడ్డి రమ, దుగ్యాల స్వప్న, రుచినిపర్తి గ్రామానికి చెందిన గుండెపు రెడ్డి నరసింహా రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్లపల్లి రవీందర్, మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి, మృతురాలి భర్త శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వ శరత్ కుమార్, ఓదేలు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఝాన్సీ మృతదేహానికి నివాళులర్పించిన బొట్ల సుధాకర్

**టేకుమట్ల మార్చి 03 ప్రభాతవార్త=**



టేకుమట్ల మండలంలోని రామ కృష్ణాపూర్ (వి) గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ బోయిని ఝాన్సీ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా. విషయం తెలుసుకున్న భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది (జి. పి) బొట్ల సుధాకర్, మంథని నియోజక వర్గ ఇరిగేషన్ డి ఈ రమేష్ బాబు మంగళవారం బోయిని ఝాన్సీ మృతి దేహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట రాయపర్తి సర్పంచ్ రాజ్ జగన్ ప్రకాష్, పుల్ల అమృత రావు, మచ్చ సత్యం, అంగన్వాడి యూనియన్ నాయకురాలు విమలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మున్సిపాలిటిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

## కోతులు, కుక్కల బెడద నివారణకు చర్యలు

## త్రాగునీటి సమస్య రాకుండా ప్రణాళికలు

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

## ఎంఎల్ఎ సహకారంతో అభివృద్ధి

## భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కోంరయ్య



**భూపాలపల్లి, మార్చి03, ప్రభాతవార్త** భూపాలపల్లి మున్సిపాలిటిని ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు సహకారంతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ బుర్ర కోంరయ్య అన్నారు. ఇటీవల మున్సిపాలిటికి ఎన్నికలు నిర్వహించగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. భూపాలపల్లి మున్సిపాలిటి ఏర్పడిన అనంతరం మూడవ సారి జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఎంతో ఆదరించి గెలిపించినందున వారి సమస్యలను పరిష్కరించుటకు ముందుంటామని వెల్లడించారు. మున్సిపాలిటి పరిధిలోని 30 వార్డులలో ప్రధానంగా కోతులు, కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చిందని, కొన్ని వార్డులలో త్రాగునీటి సమస్య ఉందని, పారిశుద్ధ్య పనులు చేపట్టే కార్మికుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికి దశల వారిగా పట్టణ ప్రజల సమస్యలను గుర్తించి నెరవేర్చుటకు కృషి చేస్తామని ప్రకటించారు.

### ప్రాధాన్యత క్రమంలో......

ఈనెల 9న మొట్టమొదటి సారిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయటం జరుగుతుందని, అట్టి సమావేశంలో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న కోతులు, కుక్కల బెడద నివారణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి నివారణ చర్యలకు శ్రీకారం చుట్టుతామని పేర్కొన్నారు. పట్టణంలోని 30 వార్డులలో కోతులు, కుక్కల మూలంగా అనేక మంది ఇబ్బందులు పడుతున్నందున వాటి నివారణ కోసం పట్టి ఇతర దూర ప్రాంతాలలో వదిలి వేయటం జరుగుతుందన్నారు. పట్టణంలోని 5,6 వార్డులలో త్రాగునీటి సమస్య ఉందని తమ దృష్టికి వచ్చిందని, త్వరలో అట్టి సమస్యకు పరిష్కారం చూపుతామని అన్నారు. అదే విధంగా పారిశుద్ధ్య పనుల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా పనులను చేపట్టడం జరుగుతుందని, క్లీన్ అండ్ గ్రీన్ నినాదంలో భాగంగా చెత్త చెదారంను తొలగించటంతో పాటు పట్టణంలోని అవసరం ఉన్న చోట మొక్కల పెంపకం చేపట్టి హరితహారంకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. మున్సిపాలిటి పరిధిలో 60 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉండగా మరి కొంత మంది అవసరం ఉందని, కౌన్సిల్ తీర్మాణం మేరకు ఉద్యోగులను నియమించటం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి వాడలో చెత్త చెదారం పేరుకు పోకుండా చర్యలు తీసుకుంటామని, ఇందుకు పట్టణ ప్రజలు సైతం సహకరించాలని కోరారు. పట్టణంలోని పలు కాలనీలలో సీసీ రోడ్లు, సైడు కాల్వలు, విద్యుత్ సమస్యలను గుర్తించి చేపట్టడం జరుగుతుందని అన్నారు. అవసరమైన చోట త్రాగునీటి బోర్లను వేయటం జరుగుతుందన్నారు.

### మరమ్మతులు త్వరగతిన.....

పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైకుంఠదామంలో పేరుకు పోయిన సమస్యలను ఇప్పటికే గుర్తించటం జరిగిందని మరమ్మతులు త్వరిత గతిన చేపడతామని, మున్సిపాలిటిలో ఐదు ట్రాక్టర్లు పనిచేయటం లేదని వాటిని మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావటం జరుగుతుందన్నారు. అదేవిధంగా చెత్తబండ్లు సైతం కొన్ని రిపేర్లు చేపిస్తామన్నారు.

### యుద్ధప్రాతిపదికన రోడ్ల విస్తరణ పనులు......

పట్టణ పరిధిలో రోడ్ల విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. క్రిష్ణకాలనీ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు, అంబేద్కర్ సెంటర్ నుండి కేటికే ఓసీపీ 02 వరకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేసి సెంట్రల్ లైటింగ్ పెడతామని వెల్లడించారు. జయశంకర్, అంబేద్కర్, రాజీవ్ సర్కిల్ వద్ద విస్తరణ పనులు చేపట్టి లైటింగ్ పనులు చేపడతామని, అదే విధంగా బస్టాండ్ సమీపంలో గద్దర్ సర్కిల్ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

### ఉద్యోగుల పనితీరును గాడిలో పెడుతా......

మున్సిపల్ ఉద్యోగుల పనితీరును గాడిలో పెట్టడంతో పాటు అవసరమైన ఉద్యోగులను నియమించటం కోసం స్థానిక ఎంఎల్ఎ సహకారం తీసుకుంటామని పేర్కొన్నారు. ఉద్యోగుల కొరత ఉన్నప్పటికి సమస్యను అధిగమించటం జరుగుతుందని, ప్రాధాన్యత క్రమంలో ఉద్యోగుల భర్తీ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, పట్టణ ప్రజలు పన్నుల చెల్లింపు విషయంలో జాప్యం చేయరాదని, పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. పట్టణ అభివృద్ధి విషయంలో అన్ని వర్గాల సహకారం, సూచనలు పాటించి అభివృద్ధి చేయటం కోసం పని చేస్తామని చైర్మన్ బుర్ర కోంరయ్య వివరించారు.

# మొగుళ్ళపల్లిలో ఘనంగా హోలీ సంబరాలు



**మొగుళ్లపల్లి, మార్చి 03 , ప్రభాత వార్త:** మండల కేంద్రంలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రజలు, చిన్నారులు ఉదయం నుంచే ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, కేరింతలు చేస్తూ ఆనందంగా గడిపారు. వీధుల్లో, రోడ్లమీద సందడి నెలకొంది. హోలీ పండుగ సోదర భావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తుందని పలువురు పేర్కొన్నారు చిన్నారులు అత్యంత సంతోషంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు .కాలనీలు మరియు బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పెద్దలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లు కుంటూ, పాటలకు నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలలో మునిగి పోయారు. ఈ వేడుకల్లో చాట్ల రవీందర్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు క్యాథరాజ్ రమేష్ ,మొగుళ్ళపల్లి బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు గుడిమల్ల రమేష్ ,బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షుడు కుమార్, నడిగోటి రాము , చిలకమారి శ్రీనివాసు, లోనే శివాజీ, ఎయిర్టెల్ శీను,ఎల్లేటి మధుకర్ రెడ్డి, కిరణ్ ,నరసింహారెడ్డి, సురేందర్, రాజేందర్ , జనార్ధన్,మధు, నరేష్,ఇతరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో చిన్నారుల హోలీ ఖేలీ..

**చిట్యాల, మార్చి 3 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో యువకులు, చిన్నారులు హోలీ క్రీడల్లో పాల్గొన్నారు. రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. అయితే చంద్ర గ్రహణం మూలంగా హోలీ ఉత్సవాలకు మండల ప్రజలు దూరంగా ఉన్నారు. ప్రభుత్వం పాఠశాలలకు మంగళవారం సెలవు దినంగా ప్రకటించడంతో చిన్నా రులు హోలీ పండగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో చిన్నారులు వల్లాల అంజు శ్రీ, దిండు హర్షిత, హిమాన్సి రుద్ర, తాటి పెళ్లి వేదాన్స్, కౌశిక్, పెరుమాండ్ల హర్షవర్దన్, రిషిక తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ శివ పార్వతుల కళ్యాణం

**మోత్కూరు, మార్చి 3 ప్రభాతవార్త;**





మోత్కూరు పట్టణంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం మంగళవారం ఉదయం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తుల జయజయధ్వానాలు, మంగళ వాయిద్యాల నాదంతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. ఉత్సవం సందర్భంగా స్వామివారి మూలవిగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు నిర్వహించగా, కళ్యాణ వేదికను పుష్పాలతో అందంగా శోభాయమానంగా తీర్చిదిద్దారు. అర్చకుల మంత్రపఠనంతో జరిగిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తుల హృదయాల్లో అపారమైన భక్తి భావాన్ని నింపింది. స్వామివారి కళ్యాణ సమయానికి ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. భక్తులు ఆనందోత్సాహాలతో స్వామివారిని కాంక్షి ంచి కర్పూర హారతులు సమర్పించారు. గ్రహణం ఉన్న నేపథ్యంలో ఆలయ ఆచారాలను దృష్టిలో ఉంచుకొని వేదమూర్తులు కళ్యాణ మహోత్సవాన్ని చేసిన అనంతరం శాస్త్రోక్తంగా దేవతామూర్తులను ఆలయంలోకి ప్రవేశపెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రహణ కాలం ప్రారంభానికి ముందే ఆలయ ద్వారాలను మూసివేసి భక్తుల ప్రవేశాన్ని నిలిపివేశారు. భక్తుల కోలాహలంతో ముగిసిన ఈ కళ్యాణ మహోత్సవం భక్తుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా అనిపించింది. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తమ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రగౌడ్, మోత్కూరు చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్ కురిమిళ్ళ ప్రమీల, కొండ శోభ సోమల్లు, మొగుళ్ళ అనురాధ, ఘనగాని శైలజ నరసింహ, పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, బీసు శ్రీకాంత్, కరుపోతుల వెంకన్న, మెంట రమణ నగేష్, కంచర్ల రామకృష్ణారెడ్డి, డాక్టర్ లక్ష్మీ ్మ నరసింహ రెడ్డి, పైళ్ళ సోమిరెడ్డి, కమిటీ సభ్యులు అరవింద్ రాయుడు, బయ్యాని రాజు, బుర్ర యాదయ్య, బుర్ర కృష్ణ, ఉయ్యాల అంజయ్య, బుర్ర నర్సయ్య, బీసు యాదగిరి, తొట్ల యాదగిరి, గుండు శీను, శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేత



**నార్కెట్ పల్లి ప్రభాత వార్త మార్చి 03**

మంగళవారం ఏర్పడినటువంటి కేతుగ్రస్త పాక్షి క చంద్రగ్రహణం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాలను మూసివేశారు. మండల పరిధిలోని చెరువు గట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం, గోపాలపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం, పట్టణ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీవారిజాల వేణుగోపాల స్వామి ఆలయం, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం, రామలింగేశ్వర ఆలయం, అయ్యప్ప దేవస్థానం, సహా ఇతర అన్ని ఆలయాలు, వివిధ గ్రామాల్లోని దేవాలయాలు గ్రహణ కాలంలో మూసివేయబడ్డాయి. గ్రహణం ప్రారంభానికి ముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆచారసంప్రదాయాల ప్రకారం గ్రహణ సమయంలో దేవతా విగ్రహాలకు తెరలు వేసి, పూజా కార్యక్రమాలను నిలిపివేశారు. గ్రహణం ముగిసిన తర్వాత ఆలయ ప్రాంగణాలను శుభ్రపరిచి, సుద్ధి చేసి తిరిగి భక్తులకు దర్శనానికి నేడు ఉదయం అనుమతించనున్నారు.

# గుండాల కాల్వలపై విప్ సుడిగాలి పర్యటన

అసంపూర్తి పనులకు చెక్ చెరువులు నిండే దిశగాకీలక ఆదేశాలు
అసంపూర్తి పనులకు చెక్
చెరువులు నిండే దిశగాకీలక ఆదేశాలునవాబ్ పేట రిజర్వాయర్ పై ప్రత్యక్ష సమీక్ష ప్రభుత్వ విప్ ,స్థానిక ఎమ్మెల్యే బీర్లయిలయ్యసంపూర్తి పనులకు గ్రీన్ సిగ్నల్ చెరువులు నిండే దిశగా కీలక నిర్ణయాలు





**గుండాల మార్చి 3 ప్రభాతవార్త**

: గుండాల మండలంలో సాగునీటి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గుండాల మండలంలోని సుద్దాల, అనంతారం గ్రామా ల సమీప కాల్వలను స్వయంగా సందర్శించి పరిశీలించారు. సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న కాల్వ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతారం వద్ద నిలిచిపోయిన కాల్వ మరమ్మతులు పూర్తయితే అనంతారం చెరువు మాత్రమే కాదు, సుద్దాల, వెల్మజాల, బ్రాహ్మణపల్లి, సీతారాంపురం గ్రామాల పరిసర ప్రాంతాల చెరువులు కూడా నిండే అవకాశముందని విప్ తెలిపారు. రైతుల సాగునీటి అవసరాలు తీర్చడమే లక్ష ్యంగా పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. కాల్వల వెంట పర్యటిస్తూ స్థానిక రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పనుల్లో ఆలస్యం సహించబోమని హెచ్చరించిన విప్, నాణ్యతకు రాజీ పడవద్దని స్పష్టం చేశారు. గుండాల మండలంలోని చెరువులు నిండితే భూగర్భ జలాల మట్టం పెరిగి పంటల దిగుబడులు మెరుగుపడతాయని పేర్కొన్నారు. గుండాల మండలానికి అధికంగా నీరు అందే విధంగా నవాబ్ పేట రిజర్వాయర్ ను కూడా బీర్ల అయిలయ్య సందర్శించారు. రిజర్వాయర్ నుంచి కాల్వల ద్వారా నీరు చేరే క్రమంలో పలు గ్రామాల వద్ద గేట్ వాల్ సమస్యలు తలెత్తుతున్నాయని గుర్తించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి అడ్డంకులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కాల్వల పునరుద్ధరణతో వర్షాధారిత వ్యవసాయం నుంచి సాగునీటి ఆధారిత వ్యవసాయానికి మారే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండలానికి శాశ్వత నీటి వనరులు అందించాలనే లక్ష ్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉందని విప్ స్పష్టం చేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధ్యాప కృష్ణారెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ లింగాల బిక్షం గౌడ్, దంతూరు మల్లయ్య, డాక్టర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్లించే లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని ప్రకటించింది. మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న ఈ కార్యాచరణపై హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు సమయపాలనతో అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను 99 రోజులలో సంపూర్ణ పరిష్కారం చేయాలని, సంక్షేమ పథకాలు అర్హులకు పారదర్శకంగా చేరేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలని ఆదేశించారు. ప్రతి శాఖ పనితీరును వారానికోసారి సమీక్షి స్తూ, జిల్లా ల వారీగా ప్రగతి నివేదికలు సమర్పించాలని సూచించారు.

**యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రత్యేక దృష్టి.**

. జిల్లాలోతాగునీటి సరఫరా, రహదారి మరమ్మతులు, పాఠశాలలు, ఆసుపత్రుల మౌలిక వసతుల అభివృద్ధి, వ్యవసాయ, సాగునీటి సమస్యల పరిష్కారం, గ్రామ, పట్టణ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార శిబిరాలువంటి అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతికి సూచనలు అందాయి. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి కార ్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు, గ్రామ సభలు నిర్వహిస్తామని వెల్లడించారు. 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' ద్వారా ప్రభుత్వం ప్రజలకు చేరువ కావడమే లక్ష ్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో కారా ్యచరణకు స్పష్టమైన టైమ్‌లైన్‌తో ముందుకు సాగాలని, పనితీరులో ఎలాంటి నిరక్ష ్యం సహించబోదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 99 రోజుల ఈ ప్రత్యేక కార్యాచరణ విజయవంతమైతే, పరిపాలనలో పారదర్శకత, వేగం పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.